విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103247 మార్చి 19 వ తేది 1936 గురువారము అర్ధ సం॥ చందా రూ 3

సంపుటము ౧౦ } తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. { సంచిక ౨౬

శ్రీ యువ సం॥ ఫాల్గుణ బ॥ ౧౧ గురువారము.

అసెంబ్లీ చిత్రములు

ప్రభుత్వమునకు x రోజులలో ఆరు పరాజయములు

[illegible]

గాని సరిగా అక్షరా నిమిషమునకు బెంగాలు ప్రభుత్వమువారు దానిని ఉపసంహరించుకొనిరట. అసెంబ్లీ సభ్యుడు తన నిరోధాజ్ఞనకర్తను నకు ఉపన్యసించుచుండెను. అతడి నిట్టునిర్బంధపరచుట అన్యాయము గాదాయని కాంగ్రెసు సభ్యుల ఆక్షేపణ. క్రెయికుగారు సమాధానమిచ్చుచు ఘటక్జీగారు మిన్న ప్రాంతాలలో అమలులో నున్న కొన్ని శాసనములను అతిక్రమించుచున్నట్లు ఎవరికిగాని బోధించకుండుటకై అట్టినియామకము చేయబడినదనిరి. కాని అదేమి చట్టములో ఘటక్జీగారు శాసనోల్లంఘనము చేయవలెనని నాటయిచ్చినను వారిననుమానించుటకుగల కారణములేమిటో సరిగా తెల్పుటలేదు.

* * *

సైనికవిధాన ఖండనము

మార్చి౧౧వ తేదినాడు ప్రభుత్వమువారి సైనికవిధానముపై అతితీవ్రమైన ఖండన చేయబడినది, సైనికశాఖ కార్యదర్శియగు టోటెన్‌హాంగారికి ఊపిరియాడనియ్యకుండ చేయబడెను. కజ్వాన్‌లాల్ గాబాగారు తెచ్చిన కోత ప్రతిపాదనముపై ఈచర్చజరిగెను. గాబాగారి ఉపన్యాసము చాల మనోహరముగా నుండెను. సేనలో భారతీయాధికారుల సంఖ్య త్వరగా హెచ్చించబడుటలేదనియు, బ్రిటిషు అధికారుల స్థానములు కదలకుండ ఉండునట్లు చేయబడుచున్నదనియు, సేనలపై ఖర్చు చాలా మితిమీరియున్నదనియు ఇవి వివిధసభ్యుల ఆక్షేపణలసారము. అయితే విశేషాంశములను చెప్పుటలో ఒక్కొక్కరు ఒక్కొక్క నమూనారము చూపించిరి. గాబాగారు సైనికశాఖలో భారతీయులయెడ పక్షపాతము చేయబడుచున్నదని చూపుటకు చెప్పిరిగదా, సైనికశాఖలో ఖర్చుతగ్గించుడయ్యా అని కోరగాకోరగా తుదకు గత కాలములో బ్రిటిషుఆఫీసర్లకు నాయకులుకాగలభారతీయాధికారులందరకును "రిట్రెంచిమెంటు" అనుపేరతీసివేయబడిరి–అని చెప్పిరి. ఇట్లే ఎందుకయ్యా సేనలో భారతీయులసంఖ్యను ఎక్కువచేయరుఅని ఎంతోమూరవడుగగా, ఆదివరలో ప్రధాన సేనాధిపతిగ నుండినవారు ఆకాధిరపదవులను సామర్థ్యముతో నిర్వహించగల భారతీయుడు చిక్కుటలేదనిరి–ఇండియన్ మిలిటరి అవుడమీవారు సైనికపరీక్షలయందు మార్కులువేయుటలో అభ్యర్థుల రాజకీయాభిప్రాయములనుబట్టియు, వారలతండ్రుల గుణములనుబట్టియు మార్కులు వేయుచున్నప్పుడు సరియైన భారతీయుడేవిధముగా దొరకునుఅని ఆక్షేపించిరి ౧౯౧౩–౧౪లో రూ౩౦కోట్లుగా నుండి సైనికవ్యయము నేడు రూ౪౫ కోట్లు ఉండుటకు తగిన న్యాయమైనకారణమేలేదని తుదకు దేశములో ఇందువిషయమై ఆశాంతప్రబలియున్నదనియు, అంతర్జాతీయ పరిస్థితులు పరిశీలించిన సేటిస్థితిలో అట్టిఆశాంతినుండితప్పించుకొనుట ముఖ్యమనియు వెరశించిముగించిరి.

ఇక సర్ హాస్రీ గిడ్నీగారు, తమ ఆంగ్లోఇండియనుత్వమునకు తగినట్లే ఉపన్యసించిరి ఒకనంక కోతప్రతిపాదన కెదిరించుచు ఇంకొకవంక ప్రభుత్వమువారికి "ఏమయ్యా యింత మొక్కోనుచుండినా ఆక్షయపత్రము ఇండియాలో కాకలసినంతవుంది వస్తువులు దొరకుచుండ అనర్హులనైనను బ్రిటిషువారిని ఏర్పాటుచేయక భారతీయులనే ఏర్పాటు చేయరాదా?" అని ఒక సూచనను జారవిడిచిరి.

గాడ్గిల్‌గారి ఉపన్యాసము చాలా మెచ్చుకొనబడినది. ప్రిటీవలనే సిక్కుద్రావిడాదు ఆల్లరుల సందర్భమునుబట్టి మొకద్దమాలో సిక్కుద్రావిడులకు నేరస్తులతరపున వాదించుటకై వచ్చిపోయినది మనవారలకు జ్ఞాపకముండును. వారు ఉపన్యసించుచు, ౧౮౫౭లో జరిగినటువంటి సిపాయీల పితూరి మరొకటి జరుగునేమోయను భయముతో భారతీయులలో నెవరుగాని రాజకీయ జ్ఞానముకలవారు సేనలలో చేర్చుకొనబడుటలేదని నిర్మొగమోటముగా అడిగిరి. అడిగి అంతటితో ఊరకుండక, ఇప్పుడు విశ్వవిద్యాలయములనుండి వెడలువారు వనితోయుద్యోగము లేనపుడు ఊరకుందురా? ఒకప్పుడు లార్డు మెకాలేగారికి పిరికిపందలనిపించిన బెంగాలీలు ఇప్పుడు చాలా సాహసులై

వైస్రాయిగారి విమానంలో మేముకూడా ఎక్కవచ్చునా?

ఒక అసెంబ్లీ సభ్యుని ప్రశ్న

(మొదటి పేజీ తరువాయి)

నారు. వీరలనందరిని సేనలలో ఉపయోగించుకొనకపోయినచో ఇప్పటిదుండు ప్రభుత్వమునకు కాలము దగ్గరకు వచ్చినదన్నమాటయే అని బెదరించిరి. అంతేగాక ౬౬౦౦౦ మంది బ్రిటిషు సోల్జర్లనుతీసి భారతీయులను పెట్టినచో రూ ౧౩కోట్ల రూపాయలు ఖర్చులో తగ్గునని చెప్పగా టోటెన్‌హాంగారు కాజాలదనిరి. గాడ్గిల్‌గారు "వెంటనేకొఖిటేషన టెర్మినల్" నివేదికనుచూపి టోటెన్‌హాంగారి నోరుమూసిరి.

తమాషా

ఇంతలో ఒకతమాషా. కెప్టెన్ షేర్ మహమ్మద్‌గారు "ఎందుకయ్యా మీరంతా యీవిధంగా ఘోషపెట్టుతారు. సేనలో రాజకీయములను ప్రవేశించకుండా చూడవలె" అన్నారు. సరి అదేమొదలు షేర్‌మహమ్మద్ గారిని కాకినిపొడిచినట్లు పొడుచుటకు "అయ్యా మీరెందుకు వచ్చారు ఈఅసెంబ్లీకి? మీరు సేనలో పనిచేసినవారు. అసెంబ్లీ రాజకీయమైనదే!" అన్నారు. షేర్‌మహమ్మద్‌గారుండి "అయ్యా నేను సేనలో చాలించుకొని ఎన్నిరోజులో దాటినవి" అన్నారు.

తర్వాత మంగళసింహుగారు, డాక్టర్ దేశముఖుగారు, జిన్నాగారు ఉపన్యసించారు. జిన్నాగారు ప్రచండమైన ఉపన్యాసము చేసి అఖరుకు అధికారసభ్యులను సంబోధించి "అయ్యా, మీకు కోరిక ఉన్నచో సేనఅంతయు భారతీయులతో నింపుటకు ఎట్టి అటంకములు గాని లేవు. మీకసలు అట్టి కోరికయేలేదు." అని తేల్చిరి.

టోటెన్‌హాంగారు వెకటకథలనే ఏకరుపెట్టినతర్వాత ఓట్లుదీసికొనగా ౬౯మంది అనుకూలురతోను ౪౭ మంది ప్రతికూలురతోను ప్రతిపాదన గెలిచెను.

హాలెండీపార్లమెంటుకు కోత

పిమ్మట హోండీపార్లమెంటువారు కోరినమంజూరీలో మరొకకోతను ఆనేగారుప్రతిపాదించిరి. ప్రభుత్వమువారు ప్రజలహక్కులను సంకోచపరచు తీవ్రనిర్బంధవిధాన పట్ల అసమ్మతి తెల్పుటకై ఈప్రతిపాదన చేయబడెను. గతసంవత్సరము ఇట్టిప్రతిపాదనము శాసనసభలో ఆమోదింపబడినను దానిపై ఎట్టిచర్యయు తీసికొనబడకపోవుటచేమరల అట్టిప్రతిపాదనము నిపుడు చేయవలసి వచ్చెననిఆనీగారు చెప్పిరి. ఖజ్జపీగారు నిర్బంధవిధానమును శాశ్వతము శాసనములను శాసనసభద్వారా పొందించి, ఇపుడు ఇట్టిప్రతిపాదనము చేయుట తగదని చెప్పగా, సభ్యులలో ఒకరు అధ్యక్షునికొన్నిగు ఓటువల్ల ఆమోదము జరిగెనని చెప్పిరి. చర్చపూర్తికాకముందే సభమరుసటిరోజుకు వాయిదావేయబడెను

* * * * * *

మరునాడు ఘన్నవీగారు ఉపన్యాసమును సాగించి విప్లవాందోళకులను అనుమానించి జైయిళ్లలోనుంచుటయందు ఎట్టిఅన్యాయముగాని జరుగుటలేదనియు, విప్లవోద్యమముచే ప్రాణనష్టము కలుగకుండ చేయుటకు ప్రభుత్వమునకు విశేషాధికారములు అవసరమనియు చెప్పిరి డాక్టర్ ఖారేగారు ప్రతిపాదనను బలపరచిరి. పి. ఏ. యస్. శర్మగారు ప్రతికూలముగ మాట్లాడుచుండగా అతనిమాట పరిగాపోకుండ సభ్యులుఅతనికి విసుగుకలిగించిరి. నిర్మల్ చంద్రగారు ఉపన్యసించినతర్వాత క్రెయిక్‌గారు శాంతముగా సమాధానమిచ్చుచు, ప్రభుత్వమువారు అన్యాయముగా ఎవరినికాని బాధించుటలేదనియు, విప్లవకారకుడని అనుమానమునకు ఎంతో సాక్ష్యము లభించినమీదటగాని ఎవరును జైళ్లలోనుంచబడుటలేదనియు విపులముగా నిరూపించి ఇట్టికోతప్రతిపాదనమును జాగ్రతగా ఆలోచించినదిఆమోదించవలదనిరి. తుదకుఓట్లలో ౬౨ ప్రతిపాదన కనుకూలముగను, ౬౨ ప్రతికూలముగను వచ్చెను. ప్రభుత్వపజయము తప్పదయ్యెను. కాని ఒక్కవోటువారలతో వచ్చినఈవిజయమునకు జిన్నాగారిపక్షము అనుకూలమైన ఓట్లిచ్చుటతోడ్పడియుండక తటస్థమైయుండెను.

యూరపీయసభ్యుని కోతప్రతిపాదన

అందరు కోతప్రతిపాదనలు చేయుచుండగా నేనెందుకు ఊరకుండవలెనని కాబోలు యూరపీయసభ్యుల నాయకుడగు, సర్ లెస్లీహడ్సన్‌గారు అర్థశాఖవారి మంజూరిమొత్తములో కోతప్రతిపాదించిరి. అవసరమైనఖర్చులకై అవసరపుపన్నులని కొన్నివేయబడినవి: అందులో గొప్పఆదాయములు గలవారలకు సర్‌ఛార్జిఅను ఒకపన్నుగలదు. అవసరపుపన్నులను తీసివేయవలెనని గోరుటయే ప్రతిపాదనయొక్క ఉద్దేశ్యమనుచు హడ్సన్‌గారు ఉపన్యాసముసాగించి ఆదాయపుపన్ను, సర్‌ఛార్జి మను భారంగనున్నదనియు, వాటిని తగ్గించవలెననియు మొరపెట్టిరి. మోడిగారు, పండిత్ గోవిందవల్లభ పంతుగారు ఈయూరపీయునిపై సానుభూతిచూపిరి, కాని అర్థశాఖామంత్రియగు గ్రిగ్గుగారు భారతదేశంలో అందరికిని పన్ను లెక్కువయే—అందులో యూరపీయులు మున్నగు పెద్దఆదాయముగల వారికంటె వ్యవసాయకులు మున్నగు సామాన్యులకు యింకను ఎక్కువభారము—వారికేమియు సహాయము చేయకయే ఆదాయపుపన్ను, సర్‌ఛార్జిలను తగ్గించజాలననిరి.

తుదకు ఓట్లుగైకొనగా హడ్సన్‌గారికి అనుకూలముగా ౧౭ ను, ప్రతికూలముగా ౭౩ ను వచ్చుటచే, వారిప్రతిపాదన దేవుడెయ్యాలంటూ పల్టికొట్టింది.

* * * * * *

గిరిగారి కవకాశము

గిరిగారు అకూలిబద్దెములను గూర్చిన శాసనముపై చర్చనోజులలో మాట్లాడినదిమొదలు మరల ఏమియు మాట్లాడుటకు తగిన అవకాశము లేకుండెను. అఅవకాశము మార్చి ౧౩ వతేదినాటి సమావేశములో లభించెను. ఈరోజు పనిచేయువారల కష్టములను ఏకరువుపెట్టుటకవకాశమువచ్చుటచే గిరిగారు నోరుకదలెను; సత్యమూర్తిగారు అఖరున వైస్రాయిగారి యింటిఖర్చులలో కోతప్రతిపాదించబడినపుడుగాని లేవలేదు. ప్రశ్న నవ్ యములో బ్రిటిషుసామ్రాజ్యములో చేరిన విదేశములలోను, ఇతరవిదేశములలోను భారతీయులకష్టములను తొలగించుటకై ఇండియాప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వము ద్వారాయత్నించుచునే యున్నారని బాజ్‌పాయ్‌గారుప్రభుత్వపక్షమున వచ్చిచెప్పిరి. డాక్టర్ బెనర్జీగారు దేశములో నిరుద్యోగవిషయమై అడుగగా ఎందరు నిరుద్యోగులో తెలుపుటకు అంకెలుసంపాదించుట సాధ్యముకాలేదని ప్రభుత్వసభ్యుడు చెప్పెను.

పిమ్మట ముఖ్యమైనది గిడ్నీగారి కోతప్రతిపాదన. ఆంగ్లో–ఇండియనులకు జీతములు హెచ్చించవలెనని సూచించుటకై వారు హోండిపార్లమెంటు గ్రాంటులో కోతప్రతిపాదించబోయిరికాని, ఆప్రతిపాదనకు బలాబలము లేకుండెను, ఆంగ్లో–ఇండియనుల జీతాలు తనచేపార్లమెంటుకు సంబంధించిన విషయము కాదని హాంమెంబరుగారు అనుటచే అధ్యక్షుడు ఆప్రతిపాదన సక్రమముగాలేదని కొట్టివేసెను. జోషీగారు బొంబాయి కరోడ్గిరిశాఖలో ఉద్యోగుల జీతములు హెచ్చించవలెనని సభ్యులు సేకరువు పెట్టుటకై ఒకకోత ప్రతిపాదనచేసిరి. గిరిగారు బిత్సాంఛించిరి. అబ్దురల్ అజీంగారు తదమహమ్మదీయులకు చిటగాంగు కరోడ్గిరిశాఖలో ఉద్యోగాలు లేవోయని దుఃఖించిరి. ఆతలేడ్‌గారు కరోడ్గిరి ఏర్పాట్లున్నదియు పరిశీలన సభ్యుల సూచనలు ఆలోచించగలమనిరి. కోత ప్రతిపాదన నిరాకరించబడెను.

టప్పా ఉద్యోగులు

జోషీగారు టప్పాఉద్యోగుల కష్టములకై కరువుపెట్టుటకై ఇంకొక కోత ప్రతిపాదనము గావించిరి. మరల గిరిగారు తమసూచనలను చేసిరి. టప్పాడైరెక్టరు జనరలుగారు టప్పాఉద్యోగులకును అధికారులకును మధ్య సంబంధములు సంతోషకరముగానే యున్నవనియు, యింకను ఉద్యోగులస్థితి బాగుచేయుటకుచేయబడిన సూచనలగూర్చి శ్రద్ధతో ఆలోచించబడుననియు చెప్పిరి. ఈకోత తీర్మానముకూడ నిరాకరించబడెను.

తమాషా

వైస్రాయి విమానంలో మేమెక్కవచ్చునా?

ఈరోజు మాట్లాడిన సభ్యులు చాలతొందిమందికనుక ప్రభుత్వమువారుకోరిన అనేక మొత్తములు సులువుగా శాసనసభవారి అంగీకారము నొందెను. సాయంకాలము వైస్రాయిగారి ఇంటిఖర్చుల విషయము రాగా సత్యమూర్తిగారు పొంచియుండిన పిల్లిలాగు తటాలున లేచి ఒకసారైనను వైస్రాయి యింటిఖర్చులను విమర్శింపనవకాశమువచ్చినందుకు సంతోషించుచు, వైస్రాయియింటిలో కూలివానికి నెలకురూ౧౮లు మాత్రము జీతముండగా వైస్రాయికి నెలకు రూ౨౦౦౦౦లను దరిద్ర భారతదేశము భరించజాలదనిరి. వైస్రాయిగారి విమానానికై రూ౭౫౦౦౦లు ప్రతి సంవత్సరము ఖర్చు చేయుట నష్టకరముగాదాఅని యడిగిరి, వైస్రాయిగారు అనవసరవిలాస సుఖముల ననుభవించుటకై ఖర్చులుచేయుట ఎందుకుఅనిరి. క్రెయిక్‌గారు సందుచూచుకొని ఖర్చుచేయబడినది అనవసర సుఖములకగునో కాదో వైస్రాయికేక, వారిమంత్రులకొని మీకేం తెలుసు వెళ్లిపుల్లాయీలకు? అనిఅనిరి. కాంగ్రెసువారు అనవసరసుఖముల నెరుగరనిసత్యమూర్తిగారనిరి. "అద్దదే నేను చెప్పినది." అని క్రెయిక్‌గారనిరి. ఎవరో ఒక సభ్యుడొండి అయ్యా వైస్రాయిగారి విమానంలో మేమెక్కిపోవచ్చునా? అని వెళాకోళంగా కాబోలు అడిగెను–అతడెంత సాహసియో! మనప్రభుత్వ సభ్యులుమాత్రము ఇటువంటికేకమామాలలో తీసికోయినవారు కనుకనా, సమయానికి గ్రిగ్గుగారువచ్చి "అహా! డబ్బిస్తే మీరుకూడా ఎక్కవచ్చు." అనిరి.

ఇంతలో సాయంకాలము ప్రొద్దుపోయెను. అందువల్ల ఓట్లు తీసికొనబడలేదు. అప్పటికే చాలామందిసభ్యులు స్థలవిడిచి వెలుపడిపోయియుండిరి. సభ సమావేశము మరల సోమవారమునకు వాయిదాపడెను.

వృద్ధులు—యువకులు

ఈ [illegible] కాలమున, [illegible] భాగ్యవంతులకు—బీదవారికి; హిందువులకు—మహమ్మదీయులకు; [illegible] communists కు; స్త్రీలకు—పురుషులకు, [illegible] పోరాటము జరుగుచున్నదో [illegible] వృద్ధులకు—యువకులకు [illegible] పోరాటము [illegible] వృద్ధయువకుల పోరాటము [illegible] "Popolo D'Italia" అను పత్రిక ఇట్లు [illegible].

[illegible]

[illegible]

[illegible]

సంశయ నివారణము

హైద్రాబాదు అనుమంటక ఆయుర్వేద సమితియొక్క కార్యదర్శిగారు మాకుపంపిన ఒక లేఖయొక్క ముఖ్యాంశము లివి.— తమ [illegible] ౧౦వ సంపుటము [illegible] సంచికలో "ఆయుర్వేదము" అను శీర్షిక క్రింద ఆయుర్వేద డాక్టర్ పి. బి.ఎ. ఆచార్య, డాక్టర్ పి. బి. వరదాచార్య వైద్యభూషణ్ అనువారల సంతకముతో ప్రకటింపబడిన లేఖలో [illegible] నిర్ణయాంశములకు సమాధాన మీయవలసివచ్చుటచే [illegible].

వారలు వ్రాసిన కొన్నివిషయములు "అఖిలభారతీయ అనుమంటక వైద్యులసమితి [సంఘము]యొక్క హైద్రాబాదు శాఖ"మనునది ఏమియు తెలియుమని సూచించుచున్నవి. ఈశాఖవారు వార్తాపత్రికలందు ఈ శాఖయొక్క కార్యక్రమములను ప్రకటించుచునేయున్నారు. అయినను మరల చెప్పవలసి వచ్చినది.

ఈశాఖవారు తమ మాస సమ్మేళనములను జరుపుచు వాటియందు వైద్యవిషయములను అలోపాతిక్, హోమియోపాతిక్, ఆయుర్వేద-పద్ధతుల ననుసరించి విజ్ఞానవంతులచే ఉపన్యసింపజేయుచు, సభ్యుల జ్ఞానాభివృద్ధికి తోడ్పడుచున్నారు.

[illegible] జరుపబడిన ఈశాఖయొక్క మహాసభలో అనుమంటక వైద్యులేకాక, ఇతర ఆయుర్వేద వైద్యులగు పురుషులకు, స్త్రీలకును, మరియు ఇతర వైద్యవిధానములకు సంబంధించినవారలనుకూడ పరీక్షించి, వారివారి యోగ్యతానుసారము యోగ్యతాపత్రముల నొసగియుండ [illegible] "ఈసంఘమందు అనుమంటక వైద్యులకేగాని ఇతరులకు అవకాశముండదు" అని వ్రాయుట పొరపాటు.

ఈ శాఖా సమితివారు నిజామాబాదులో ఒకశాఖను ఏర్పాటుచేసి అచ్చట, విద్య, శాస్త్రప్రచారము, మాస సమ్మేళనములు జరిపించుచున్నారు. వరంగల్లులో ప్రస్తుతము సమ్మేళనములు జరుపుచు, అక్కడ ఒకశాఖను ఏర్పాటుచేసి, ఇతర జిల్లాలలోను ఇట్టిశాఖలను ఏర్పాటుచేయ యత్నించుచున్నారు.

"గతేడు అఖిలఇండియా సంఘపు [illegible] ౧ [illegible]లో ప్రచురింపబడిన ఆర్టికల్ లో ఒకటవపేజీను [illegible] పేరాలో గవర్నమెంటువారు ౧౦ సం॥ల అనుభవము ఇత్యాదిగల వైద్యులకు ఆయుర్వేద చికిత్సకులకు "బి"తరగతియు, ౪ సం॥ల శాస్త్రము, [illegible] చికిత్సలయందు మాత్రము శిక్షణపొంది మంచి అనుభవము గలవారికి బి-తరగతియు నిర్ణయించినారు. మేము అంతకు తక్కువజ్ఞానము గలవారలకు "సి"తరగతి ఏర్పాటుచేసి, వారలు క్రమముగ "బి" "ఏ" తరగతులకు రాగల్గునట్లు చేయుటయేగాక, ఏ-తరగతి యోగ్యతాపత్రము పొందిన వారికేర్లకు "గవర్నమెంట్ అఫ్ ఇండియా— సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసన్, కీల్పాకు, మద్రాసు, వారివద్ద రిజిస్టరుచేయించు ఏర్పాట్లు కూడ చేసియున్నాము.

ఇదంతయు తెలిసికొనకనె, వైద్యశేఖరుల [illegible] సమితివారు సరిగా కార్యములను నిర్వహించుటలేదనియు, తాము యింతకంటెఘన కార్యముల చేయగలమనియు ఆవిష్కరించుచో, వారు ముందుకువచ్చిన యెడల యీసమితివారు కార్యనిర్వాహక భారమును సంతోషముతో వారి భుజముల పైవదలి, వారికి సహాయపడుచు, ఆయుర్వేదాభివృద్ధి పలుక సర్వసిద్ధముగా నున్నారు. దీనికి ఒప్పుకొనక మా సమితిలో చేరి మాతోపాటుపని చేయుటకు నిష్టములేనిచో వారుమా సమ్మేళనము నలంకరించి తమ యోగ్యతానుభవములను ఉపన్యాసరీతిగా మాసమితిసభ్యులకు శిక్షణచేయుటకు వేడుచున్నాము.

నవాబుగారికి నజరానాలు

హిందూముసల్మానుల వివాదపరిష్కార సంతోష ఫలము

ప్రజలసమ్మానము, నాయకుల యుద్యోగము

(స్వకీయ విలేఖరి)

కాలిపాక: ౩–౬–౪౫

[illegible]

ఎవరుచంపిరో?

పైలుపట్టాలపై శవము

[illegible]

గ్రామ సమాచారములు

జాగీరునుండి అర్బూము సర్ఫెఖాసులో చేరుట?

[విలేఖరి]

అనాజు: ౧౧–౬–౪౫ ఫ:—

ఇండ్లు, జనము

ఈగ్రామము భువనగిరి తాలూకాలో చేరినది. ఇచ్చట ఇండ్ల సంఖ్య సుమారు ౨౫౦. జనసంఖ్య యించుమించు ౧౫౦౦. ఇక్కడి ప్రజలు వ్యవసాయికులు. కాని కొంతవరకు విద్యావిషయములో వెనుకబడియున్నారు.

పాఠశాలలు

[illegible]

జాగీరులోనుంచి సర్ఫెఖాసులోచేరుట

[illegible]

రెవెన్యూపైన అభివృద్ధి

[illegible]

కాలమాన సమాచారములు

[illegible]

రక్తములో వసంతములాడుట

[illegible]

కామునిలో బాటు ఇల్లుకాలుట

[illegible]

శారంగజేబుపగిడి దొంగలింపబడెను

[illegible]

పట్వారీసరు గ్రామాభివృద్ధి

[illegible]

పాఠశాల ఆవశ్యకము

[illegible]

[illegible]

[విలేఖరి]

[illegible]

వివాహము

[illegible]

మంత్రాల ఫలితమునకు హాస్పటాలే శరణ్యము

(విలేఖరి)

[illegible]

ఒక్కబావిలో నాలుగు శవములు

[illegible]

రూపాయిలతోబాటు ఖూరాలుకూడ దొంగలింపబడుట

[illegible]

స్థానిక వార్తలు

౧౯౩౧ నిజాంరాష్ట్రపు జనపరిగణనము

ఇది మం. ఘ. వ నిజాం ప్రభుత్వముయొక్క ఎహ్తెదామారి శాఖవారిచే ప్రకటించబడిన ౧౯౩౧ సంవత్సరపు జనపరిగణననివేదిక ననుసరించి తెలుగు తెలిసినవారలకు సుబోధముగనుండ, ఉపకరించునట్లు కొమ్మవరపు సుబ్బారావు గారిచే వ్రాయబడినది మన నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్రసంఘ ప్రచురణములలో ఇరువదిగా ప్రకటించబడినది. దీనివెల సామాన్యులకు గూడ అందుబాటులో నుండునట్లు రు ౦-౨-౦ గా నిర్ణయించబడినది. మంచి గ్లేజుకాగితములపై అచ్చువేయబడినది.

దీనినిగురించి ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శులగు మం. రామచంద్రరావు, సు. ప్రతాపరెడ్డిగారలు, తమతొలిపలుకులో నిట్లువ్రాసిరి. "ఏదేశమైన యభివృద్ధి బొందవలెననినచో, అచ్చటిజనులు తమ భూతకాలపు స్థితులను తెలిసికొని, భవిష్యదభివృద్ధికై నూతనమార్గముల న్వేషించుటవసరము. ఈయన్వేషణ కనుకూలముగా నుండుటకై ప్రభుత్వమువారు పదిసంవత్సరముల కొకసారి జనపరిగణనము గావించి పంచాలన, సాంఘిక, విద్యా, మత, పారిశ్రామి

ఢిల్లీలో మన రాజకుటుంబమునకు విందులు



శ్రీ శ్రీ రాయిగారు నవాబు అజంజాహిబహద్దరు వారి దురెషవ్వారుగారలకు విందును, నవాబు మొఅజంజాహిబహదూరు నిలోఫరుగారలకు తేనీటివిందును, తమ హైనెస్ ప్రిన్సు లాడ్జిలో ౧౯-మార్చిరోజు ఒసంగిరి.

కొన్నివిషయములకు సంబంధించిన సంఖ్యలతో నొకసంపుటమును, దానియాధారముమీద విమర్శనాత్మకమగు నివేదికగా మఱియొక సంపుటమును ఆంగ్లేయభాషయందు ప్రకటించుచున్నారు." ఇందులో ప్రభుత్వనివేదికనుండి అభిందవనంతమట్టుకు తెలంగాణానుగూర్చిన వివరములన్నియు చెలుపబడినవి. తెలుగుమాతృభాషగా గలవారు ఈరాష్ట్రమందు సంఖ్యలోనెట్లు ప్రాముఖ్యము వహించియున్నారో జూచి, తక్కిన సాంఘికాది అభివృద్ధులయందు వారల స్థితి గమనించదగినది. ఈరాష్ట్రపరిస్థితులను ఇతర బ్రిటిషిండియా రాష్ట్రములతోను, ఇతర దేశములతోను పోల్చిచూచుకొనుటకై మూడు అనుబంధములు చేర్చబడినవి.

రౌగన్-ఏ-అమల
(తల నూనె)
(Rougan-E Amla)

వెండ్రుకలు పెరుగుటకు ఇది ప్రత్యేకమైన తైలము. సమ్మోహింపచేయునట్టి ఉత్తమమైన పరిమళము మేలురకపు కొబ్బరినూనెతో చేయబడినది. గొప్పవారు, రాజులు మహారాజులు వాడుదురు. ఒకతడవవాడిన దానియొక్క పరిమళమును మీరె గ్రహించగలుగుదురు.

వెల పెద్ద సీసా ౧కి రూ 1-4-0
చిన్నసీసా ,, , 0-12-0

మేనేజరు, రూహి-టానా కంపెనీ,
గౌలిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)

ఆంధ్రులచరిత్రము ౪వ భాగము

శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారు రచించిన ఈయిదవ సంపుటము గ్రంథమాలావారు అలంకరించినది విమర్శను విపులముగా ముందుసంచికలో నీయగలము.

మూడవసారి వేలము అప్పుడే పూర్తిచేయబడును

(౧-౭-౪౫ ఫ. ౨౧-౫-౩౬) శుక్రవారము సాయంత్రము ౪ గంటలకు.

ప్రతియొక్కటియు ౧-౨౦౦ గజముల కమియైనది మొత్తము ౧౩౦౦౦ గజముల కెక్కువయును గలదు. ఇప్పటి కెంతో వేలము వేసినారు. ఆవిషయము తెలిసి ఇక ఆలస్యము చేయక దానిమొక్కయు పూర్తి వేలము వేయబడును. సరూర్నగరులో మంచి స్థలము. చాలా ఆరోగ్యకరమైన ప్రదేశము. ఎక్కువ గలదు

వివరములు నాతో ౧౦ గం.నుండి ౧ గం. లోగా వచ్చి తెలుసుకొనవచ్చును.

క్రిమినల్ లాయరు బాలాగోవర్ధనదాసు

వకీలు, ప్లాసురుజెంటు

౪౬౫౩ నాథూరాంగల్లి, సాహుకుంకుంజ్
సుల్తాన్బజారు, హైదరాబాదు

ఆలసించకుడి ! 		త్వరపడుడు !!

తీసుకరా—తీసుకపో

తీసుకవచ్చుట, తీసుకపోవుటలో భూమ్యాకాశముల కున్నంత భేదము గలదని చెప్పుదురుకాని అనుభవమువలన తెలియగలదు. ఈభేదమును మేముచాలవరకు తగ్గించుటకు ప్రయత్నించినాము. మావద్దనుండి ఎవ్వరైన (నగలను) సొమ్ములను ఖరీదుచేసినయెడల అందము, ధర, నమ్మకమని మీకే తెలియగలదు. మీరేవైన [నగలను] సొమ్ములను మాకు యిచ్చినయెడల సరియైన ధరలకు తీసికొనగలము.

ఈ క్రింది అడ్రసులో విచారించుడు:—

జి. తారాచందు జవహరి,
టెలిఫోన్ ౩౭౬ ఆబిదు బిల్డింగు, హైద్రాబాదు.

ది డక్కన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడు, బెజవాడ.

దేశీయ భీమకంపెనీని ప్రోత్సహింపుడు

కనీసపుచందాలు		అపూర్వపద్ధతులు

దేశమంతట విజయవంతముగా వ్యాపారముచేయుచు పలుకుబడి సంపాదించిన


ఈసంస్థలోనే మీ జీవితముల భీమాచేయుడు

(బ్రాంచీలు:—బొంబాయి, కలకత్తా, బెంగుళూరు, మధుర, హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదు బ్రాంచి:—

అన్ని జిల్లాలలో పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

నండూరి వేంకట కృష్ణమాచార్యులు బి.ఏ.,
1488, స్టేషన్‌రోడ్డు, హైద్రాబాదు (దక్కన్).



గోలకొండపత్రిక

యువ నామ సం॥ ఫాల్గుణ బ॥ ౧౧

గురువారము

౧౩౪౩ ఫ. ఉస్మానియా విద్యాపీఠ నివేదిక

ఉస్మానియా విశ్వవిద్యాపీఠమునకు సంబంధించిన కళాశాలలలో ఒక్క గుల్బర్గా కళాశాలలో దప్పతక్కిన అన్నింటిలోను ౧౩౪౩ ఫ. లో చదువుచుండిన విద్యార్థుల సంఖ్య ౧౩౪౨ వ ఫ. లోకంటె హెచ్చియుండుట సంతోషవిషయము. ఒకటిరెండు ఇంటర్మీడియేటు కళాశాలను వదలి, ౧౩౪౨ ఫ. లో కంటె ౧౩౪౩ ఫ.లో ౧౬మంది తగ్గినది పోగా, మొత్తము ౧౬౩ మంది హెచ్చిరి. మొత్తము విద్యార్థుల సంఖ్యలో సగముమందికి ఉచితవేతనముల నీయవలసిన అవసరములేకున్నను, మన రాష్ట్రముయొక్క జనసంఖ్యను బట్టి చూచినచో కళాశాల విద్యా సౌకర్యములను ఇంకను ఎక్కువ అనుకూలము చేసిన, విద్యార్థులసంఖ్య ఇంకను హెచ్చ వచ్చును. ఇదివరకు ఈ కళాశాలలలో మొదటితరగతిలో ౧౫౦ మందికంటె ఎక్కువ చేర్చుకొనరాదని అనుకొనబడి యుండ, ప్రజల ప్రార్థనల నంగీకరించి అధమపక్షము ౨౦౦ మందివరకు చేర్చుకొనవచ్చునని విద్యాపీఠమువారు దయ జూపినందుకు ప్రజల కృతజ్ఞతకుపాత్రులు.

పరిశోధన భాగములో గణితశాస్త్రము, రసాయనశాస్త్రము, వృక్షశాస్త్రము, జంతుశాస్త్రము, భౌతికశాస్త్రము, చరిత్ర, ఉర్దూ—పీట్లలో జరిగినపనిముందు తెలుగుశాఖలోను, సంస్కృతశాఖలోను జరిగినట్లు నివేదించబడిన పని మాకేమియు గొప్పగా అగపించుటలేదు. పట్టుకొన్నచో ఈ రెంటిలోకూడ మంచిపరిశోధనపని చేయవగినది లేకపోలేదు.

తర్జుమా శాఖను గురించియు, విద్యాపీఠపు ముద్రణాలయములో జరిగినపనిని గూర్చియు ప్రభుత్వమువారికంటెమేము ఎక్కువేగా చెప్పజాలము. వారిచేతో బాటు ఈ రెండుశాఖలసంపూర్ణసంస్కరణవలన లాభము కలుగవచ్చునని ఆశించెదము.

పరీక్షల ఫలితములను చూడగా, అందు ఉత్తీర్ణులలో ఉర్దూ మాతృభాషగాగలవారు, తదితరులు అను విభాగప్రకారము చూపినఅంకెలు, మొత్తము రాష్ట్రముయొక్క జనసంఖ్యలో రెండు తెగలసంఖ్యలకును తలక్రిందు ప్రతిబింబములుగనున్నవి. అసలు పరీక్షకుహాజరైనవారిలో ఒక్కొక్క తెగవారీగా అంకెలు విశదపరచబడినగాని సంపూర్ణ విశ్వాసముతో అభిప్రాయము చెప్పుటకష్టము. కాని ఒక విధమున మొత్తముమీద చూడగా, ఉర్దూవారకు హిందువులైనవారలు, తమ సోదర మహమ్మదీయులవలెగాక, మూడు భాషలతో పోరాడవలసి వచ్చుటముఖ్యకారణముగ నుండునని మా అనుమానము. ఈఅంశము ఎంత త్వరగా ప్రభుత్వమువారిదృష్టికి వచ్చునో, ఆనాటినుంచి రాష్ట్రములో అందరికిని విద్యాభివృద్ధి సమానముగ నుండగలదు.

వ్యాయామమునకు తోడ్పడు ఆటల పోటీయందు ఉస్మానియా విశ్వవిద్యాపీఠ కళాశాలనుండి ఒక క్రికెట్ జట్టు బొంబాయికిని ఉత్తర హిందూస్థానమునకును పోయి నానా విశ్వవిద్యాపీఠముల జట్లలతో పోటీచేసి పదింట ౫ పోటీలలో గెలిచియుండుట మెచ్చుకొనదగిన యంశము. గుల్బర్గా కళాశాల విద్యార్థులు హాకీ ఆటలో సమర్థులని ఆకళాశాల ప్రిన్సిపాలుగారు చెప్పుచున్నారు. విద్యార్థులందరును సైన్యాలచే పరీక్షించబడి యుండుటయు సంతోషించదగినది.

వేల్సు యువరాణిగారికి ఢిల్లీలో విందు

ఇప్పుడు అసెంబ్లీయొక్క అధ్యక్షులగు సర్ అబ్దుల్ రహీంగారి సతీమణి మార్చి ౧౩ వ తేది సాయంకాలము గొప్పగొప్ప స్త్రీలను పిలిచి విందు చేసెను. దానికి మన యువరాణియు, ప్రిన్సెస్ నిలోఫర్ ఫరహత్ బేగంసాహెబా గారును, బరువానూర్ మహారాణియు, సరోజినీదేవియు, హైదరీ సతియు ఆహ్వానించబడి, వచ్చియుండిరి.

లాతూరు అల్లరులు

లాతూరులో హిందువులకును ముసల్మానులకును కొట్లాటలు జరుగుటచే ఒక పోలీసు సబిన్స్పెక్టరున్ను, ఇరువుల వైపుల హిందూముసల్మానులును గాయపడినట్లు మార్చి ౧౦వ తేదినాటి అసోసియేటెడు ప్రెస్సువార్త తెల్పుచున్నది. సాయంకాలము ౭ గంటలప్పుడు ఈ అల్లరులు ప్రారంభమై రెండుగంటలకాలము జరిగెననియు, ఆకొట్లాట చాల పెచ్చుపెరిగియుండెననియు, పోలీసువారు జోక్యముచేసి వచ్చి జోక్యము కల్పించుకొనుటచే రాత్రి చీకటిపడుసరికి అల్లరులు తగ్గెననియు, ఏమో ఎట్లుండునో అని ముందు జాగ్రత్తకై తెప్పించిన సాయుధపోలీసుపటాలము గస్తీ వేయబడినదనియు ఆవార్త తెల్పుచున్నది. అల్లరి చేసినవారిలో ఆనేకులు అరెస్టు చేయబడిరి. ఇప్పుడు పరిస్థితులన్నియు అధికారుల చేతులలోకి లొంగియున్నవి. హైదరాబాదు బులెటిను పత్రికొకవిలేఖరి ఈసంగతినిగూర్చి వ్రాయుచు అరెస్టు లేనియు జరుగలేదనియు, అధికారులు ఘాతుకులకై "ప్రకాండము" చేయకుండ బెదరింపులతో మాత్రము వదలిపెట్టెదరనియు తెలియుచున్నట్లు వ్రాసినాడు.

అష్టావధానము

సికింద్రాబాదు సరస్వతీ స్వాధ్యాయ జమాన్యమువ మదరాసు క్రిశ్చియన్ కాలేజికి చెందిన దోమా వెంకటస్వామి గుప్తగారు గత శుక్రవారము అష్టావధానము చేసిరి. రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి.

మాలవ్యాగారు— సనాతనులనడుమ శాస్త్రార్థము

క్రైస్తవ, మహమ్మదీయులవలె హారిజనులలో వ్యవహరింపవలెను

నాసిక ౧౧వ అర్దిబెహస్తు ఠ౹౪ఫ — నాసికలో నొకగొప్పసభలో శ్రీపండిత మదనమోహన మాలవ్యాగారుపన్యసించుచు నిట్లుచెప్పిరి:—

"హిందువులకువప్ప యితర మేమతస్థులకును హరిజనులపై వధికారములేదు. ఇప్పటికంటె క్లిష్టపరిస్థితు లందుగూడ హరిజనులు హిందువుల పక్షమున నిలిచియుండిరి. కాని హరిజనోద్ధరణమునకై హిందూనాయకులు పాటుపడుచున్న యీకాలమున హరిజనులు వారినైతికముగు హిందూధర్మమును వీడగలరని నేనునమ్మజాలను. ఒకవేళ అస్పృశ్యత జన్మసిద్ధమని యొప్పుకొనినను శాస్త్రములందు చెప్పబడినట్లు వారికి దీక్షయొసగినయెడల వారికి సవర్ణులతో సమానముగ వ్యవహరింపబడుట కధికారము గలుగుచున్నది."

దీనితరువాత ౨౦ సనాతన పండితులకును, మాలవ్యాగారికిని అస్పృశ్యత—శాస్త్రాధారము లనుగురించి శాస్త్రార్థము జరిగెను. ఇతరుల నాసభకు రానీయలేదు.

శూద్రరాజ్యములో నివసించువారందరు శూద్రులే యగుచున్నారని శాస్త్రములు చెలుపుచున్నవిగదా మతిమీరి చెల్లడుగుచున్నారని మాలవ్యాగారు సనాతనశాస్త్రుల నడిగిరి. హిందియందును, సంస్కృతమునందును అనేకశాస్త్ర ప్రమాణములతో వాదమువడిచెను. క్రైస్తవులతోను, మహమ్మదీయులతోను పంక్తిభోజనము చేసినట్టుల హరిజనులతో మాత్రమేల వ్యవహరింపగూడదని యడిగిన మాలవ్యాగారి ప్రశ్నకు పండితులు ఒదులు చెప్ప లేకపోయిరి.

రాజప్రతినిధితో ప్రభువుగారు మాటలాడుట

ఢిల్లీ ౧౩వ అర్దిబెహస్తు:— నేడు పగలు పదునొకండు గంటలకు శ్రీప్రభువుగారు రాజప్రతినిధితో సుమారు ౪౫ నిమిషములవరకు సంభాషించిరి.

మహారాజాబహదరుగారి యుద్యోగ విరామము

మహారాజా శ్రీకృష్ణప్రసాదు బహదురుగారు ఉద్యోగమునుండి విరమించుకొనుటకు శ్రీప్రభువుగారితో విన్నవించుకొనినారనువార్త యసత్యమనియు, వారియారోగ్యము బాగుగానున్నదనియు, శ్రీప్రభువుగారి యిష్టముప్రకారము వారుద్యోగము చేయగలరనియు నసోసియేటెడ్ ప్రెసు వార్త తెలుపుచున్నది.

సనాతనులు తిరుగుబాటు

మాలవ్యాగారిపై కోపము

౧౨ వ అర్దిబెహస్తు ౪౫ భ: పంచవటిలో చందనతాంబూల సత్కారము [ఫాల్గు ము పౌర్ణ]నుండి జరిగిపట్టుచుండగా కొందరు సనాతనులు పండిత మదనమోహన మాలవ్యాస్వామి శంకరాచార్యులవారిని కొట్టుటకు ప్రయత్నించిరి. ఇందువలన సమ్మేళనమంతయు నిర్విఘ్నమైయున్నది. అస్పృశ్యతానిర్మూలన ప్రచారము సనాతనులలో నసంతుష్టిని గలిగించినదని తెలియుచున్నది.



మున్సఫుగారియిల్లు తగులబెట్టిన నేరము పరిష్కారమగుట

పై నేరములో నిందితులైన అహ్మదుహుసేను వకీలుగారిపైమలపి ఋజువగు సాక్ష్యము లేనందున అభియోగము కొట్టవేయబడెను. రక్షకభాగవారు అభియోగము నుపసంహరించుకొనినందున నిర్బంధమునందుండిన రెండవనిందితుడు గూడా విడిచిపెట్టబడెను.

బలాత్కార సంభోగము

వరంగల్లు: ౧౦—౬—౪౫

ఇల్లందు న్యాయస్థానములో ౧౪ ఏండ్ల బాలునిపై బలాత్కార సంభోగాభియోగము నిరూపించబడి అతడు వరంగల్లు సెషన్ న్యాయస్థానమునకు పంపబడెను. ఒకచిన్న బాలికతో సంగమించె దనని నేరమారోపింపబడెను నేరస్థుడు రిమాండు చేయబడెను.

క్రీ. శే. పులిగిళ్ల అంజయ్యగుప్తగారు

సంఘసంస్కరణ కార్యనిర్వాహకదీక్షితుడును, వైశ్యకులోద్ధారకాబద్ధ కంకణుండును, సనాతన మూఢాచార విరుద్ధుండును, కార్యదక్షుడును, వక్తయు, వ్యక్తయునై, సన్నవయసునందే, సాంఘిక సంస్కరణము ధైర్యస్థైర్యములతో కొనసాగించిన, కీ. శే. పులిగిళ్ల అంజయ్య గుప్తగారి అకాలమరణము నిజాము రాష్ట్రీయులకెల్లరకు మిక్కిలి విచారకరమైనది. ఈగాష్ట్రమే గాక, అసహాయయువకాంత వనిగమ్మ ప్రోత్సహించి వైశ్యసోదరుల కెల్లరకు మిక్కిలి విషాదసమయము ఈయువకుడు సాంఘిక సంస్కరణమున ముందంజవేసి స్వసాంఘికులవలన నేమి, యితర జాతీయులవలన నేమి గలిగిన పలుచిక్కులను ఎదురొడ్డి, తనని శ్చయమును కొనసాగించుకొనుచు దేశసేవకు తనకాలమునంతయు నుపయోగించుచుండ, వైశ్యకులో ద్ధారణము సుట్టులు, గట్టు, ముండ్లు పొదలుదాటి మంచి రాజబాటలో నడుచుచుండ, యీ సంస్కర్తయొక్క అకాలమరణము స్వజాతీయుల కెల్లవారికి దుఃఖము కలిగించెననుట నిక్కువము.

వ్యాసంగమునయందును, విమర్శనలయందును యీపురుషోత్తముడు ధైర్యముతో తనకలమును నడిపి, తన నిశ్చయమును చెల్లకింప వివరముగా, నిర్భయుడుగా యెన్నియో వ్యాసములను, కరపత్రములను వ్రాసి, ప్రకటించి, సంఘసంస్కరణమునకు కాన్నెచ్చిన యీయువకుని పేరు స్థిరముగా నిల్పుకొనెను.

సంఘసంస్కరణమును బూనుటచూచి అనేకులు యీపుణ్యపురుషుని అర్యసమాజీయుడనియు, బ్రహ్మసమాజీయుడనియు, సనాతనపరనిరసనుడనియు, కాంగ్రెసువాదియనియు తలంచిరిగాని, నిశ్చయమైన సనాతనధర్మమును బోధించుచు నగుటచే, మూఢాచారమే సనాతనమనువారలెల్ల నెమరువేని, "ధీయుని" ఛండగొట్టిన యీసంస్కర్తయువలో లేకపోవుటవలన తీరని కొరంతేదలిగినది.

ఇట్టిపుణ్యపురుషుని అకాలమరణమునకు సంఘసంస్కర్తలెల్లరు తమవిచారముతో బాటు తమ సామభూతిని తెలుపుచు శ్రీఅంజయ్యగారి ఆత్మశాంతికై దైవమును ప్రార్థించెదరుగాక.

సికింద్రాబాదు, } దోసన్ నాగ్యానారావు,
౧౩—౩—౩౬ } సాంఘికకళింద సేవకులు

ఉస్మానియా విద్యాపీఠము ౧౩౪౩ ఫ. నివేదిక

ఉత్తీర్ణులలో హిందువులసంఖ్య అందరికంటె తక్కువ

ఉస్మానియా విశ్వవిద్యాపీఠముయొక్క రిజిస్ట్రారుగారగు మౌల్వీ ఏ. అజ్వారి, బి. ఏ. గారు ఈవిద్యాపీఠము ౧౩౪౩ ఫ. లో చేసిన పనులనుగూర్చి నివేదిక తయారుచేసినారు. దాని ప్రతియొకటి మాకు అంపబడినది. ఇదివరకే ఎప్పటికప్పుడు మాపత్రికలో వార్తలుగా ప్రకటించబడిన విషయములు కొన్ని ఈనివేదికలో గలవు. అట్టివాటిని, పాఠకమహాశయులకు తెలిసికొన కుతూహలమునీయని విశేషాంశములను వదలి, తక్కినముఖ్యవిషయముల నీక్రింద ప్రకటించుచున్నాము.

విద్యావిధానపు మార్పులు

మనవిశ్వవిద్యాపీఠ ప్రతినిధిగా సర్ అక్బర్ హైదరీగారు (ఇప్పుడు రైట్ అనరబిల్ అనదగినవారు) ౧౯౩౪ మార్చిలో జరిగిన నానావిశ్వవిద్యాపీఠ సంఘసమావేశములో పాల్గొనిరి. ఇట్లే ఆదేశముయందున జరిగిన విశ్వవిద్యాపీఠ మహాసభకును హైదరీగారు, నవాబ్ అలీయావర్ జంగ్ బహాదర్, యం. డీ గాడ్గిల్ గారితోకూడ హాజరైయుండిరి. ఈమహాసభలో నిరుద్యోగము సంభవించకుండ చేయుటకు ఇప్పుడమలులోనుండు విద్యావిధానమును సవరించుట, సాంకేతికవిద్య — అనువిషయములనుగూర్చి ఆలోచించిరి. తమకు ఆమహాసభవారు గావించిన తీర్మానమునుగూర్చి మనవిశ్వవిద్యాపీఠముయొక్క కౌన్సిలు ఆలోచించి, ఆమహాసభవారు సూచించినవిధమునను, హైదరీగారు చెప్పినవిధమునను విద్యావిధానమునంతయు సంస్కరించువిషయమై ఆలోచించవలసినదని మనప్రభుత్వమువారికి సిఫారసు చేసిరి. మనరైల్వేయొక్క ఏజంటుగారగు లియాడ్ జోన్సుగారి అధ్యక్షతన ఒకకమిటీ సాంకేతికవిద్యను ఏర్పాటుచేయువిషయమై సూచనలను చేయుటకు కోరబడెను. ఆకమిటీవారు యంజినీరింగు కళాశాలలో సివిల్ యంజినీరింగు, మెకానికల్ యంజినీరింగు విద్యలు నేర్పు డిగ్రీలీయదగునవియు, ఉస్మానియా సెంట్రల్ టెక్నికల్ ఇన్స్టిట్యూటులో మెకానికల్ యంజినీరింగులో, మరియ ఎలెక్ట్రికల్ యంజినీరింగులోను సర్టిఫికేటులు వేయుట, సూచనలు చేయుటకు మాత్రమే తెలిసినవారుగాక మంచిఅనుభవశక్తిగలవారు ఎవరైనను సూచనలనిచ్చినచో ఆసూచనల ప్రకారము చక్కగా పనిచేయగల కర్మకారులను తయారుచేయుదగునవియు సూచించిరి. కమిటీవారిసూచనలు నివేదిక వెడలునప్పటికి విశ్వవిద్యాపీఠమువారి ఆలోచనలోనుండెను.

బైటిపీఠములతో సంబంధములు

మనవిద్యాపీఠము ఏకాంతముగానుండక బైటివిద్యాపీఠములతో సంబంధముగల్గియుండుటకు పైనదే ఒకనిదర్శనము చూపబడెను. ఇంకొకటి ముఖ్యమైనదేమన. ఈవిద్యాపీఠముపక్షమున కేంబ్రిడ్జిలో ప్యాలంయరుగానున్న బేగం జెయిస్ యార్ జంగ్ గారు ౧౯౩౪ జూనులో ఆక్స్ఫర్డులో జరిగిన నానాజాతీవిశ్వవిద్యాపీఠ మహాసభయందు మనవిద్యాపీఠప్రతినిధిగా పాల్గొని ఒకవ్యాసమును చదివెను. మరియు మనపీఠపు జంతుశాస్త్రశాఖలో పనిచేయు బి. కే దాసుగారు "ఇండియన్ సైన్సుకాంగ్రెసులో" పాల్గొనిరి. మనరాష్ట్రములో చేపలు మున్నగు కొన్ని జంతువులనుగూర్చి తాముకనుగొన్న విచిత్రవిషయములను చదివిరి.

విద్యార్థుల సంఖ్యలు

మనవిద్యాపీఠముయొక్క అధికారముక్రింద విద్యాపీఠముచేతనే నిర్వహించబడు ఒకకళాశాలయు, జిల్లాలలో దానిశాఖలగు ఇంటర్మీడియేటు కళాశాలలును గలవుకదా. వాటిలో ౩౫౦ మందికంటె ఎక్కువమందిని కళాశాలవిద్యయొక్క మొదటితరగతిలో (అనగా ఇంటర్మీడియేటుయొక్క మొదటిసంవత్సరములో) చేర్చుకొనరాదని అనుకోబడి యుండెనట. కానితర్వాత కళాశాలలను ప్రజాహితసంస్థలుగా చేయుటచే, ౪౫౦ వరకు చేర్చుకొనవచ్చునని నిర్ణయించబడినదట. జీతములేకుండ చదువువారలసంఖ్య ఇదివరలో విద్యార్థుల మొత్తముసంఖ్యలో సగము భాగము ఉండెడిది. ఇప్పుడు జీతముకట్టవలసిన విధిలేదను ఎలాటేని విద్యార్థుల సంఖ్యను హెచ్చించవలసిన అవసరము లేదనియు, వీలునవ వారలసంఖ్య చాలా హెచ్చినదనియుతలచి, ౩౦ మందికిమాత్రమే అసౌకర్యము ఇవ్వబడినది. దూరముగానుండు జిల్లాలలో కళాశాలవిద్యకు ఎక్కువమందిని ఆకర్షించుటకై అక్కడి ఇంటర్మీడియేటు తరగతులలో విద్యార్థులు కట్టవలసిన నెలజీతము, రూ. ౬ నుండి రూ. ౫ లకు తగ్గించబడెను.

పరీక్షల ఫలితములు

మెట్రిక్యులేషన్:—

ఇందు విశేషాంశములతో ప్రకటించబడిన స్టేట్మెంట్లనుండి గమనించదగిన అంశములుగలవు. మొదట క్రొత్తనిబంధనల ననుసరించి ౧౩౪౩ ఫ. లో జరిగిన ఉస్మానియా మెట్రిక్ పరీక్షల ఫలితములను చూతము. అగరుథియాలజీలో ౧౭ మంది పేర్లు రిజిస్టరయుండెను. వారందరు పరీక్షకు హాజరైరి. మొత్తముమీద ౧౦ మందికడతేరిరి. వారందరును మహమ్మదీయులే. ఇందుచేరిన భిన్న పాఠశాలలనుండి వచ్చినవిద్యార్థుల సంఖ్యలను విడివిడిగా చూచినను, ప్రతిపాఠశాలనుండియు మహమ్మదీయులుమాత్రమే ఇచటలరి ఇకఆదేని బంధనల ప్రకారము "ఆర్ట్సు" శాఖలో పరీక్షలజాబితా. మొత్తము ౩౪ పాఠశాలలనుండి ౫౧౪ మందిపేర్లు రిజిస్టరుచేయబడెను. అందులో ౫౦౭ మందిమాత్రమే పరీక్షకుహాజరైయుండిరి. వారిలో ౨౭౩ మంది కడతేరిరి. విడివిడిస్కూలులలో ౩౬ మంది హాజరుకాగా ౧౬ మందిమాత్రమే కడతేరిరి. వీరందరిలో ౧౭౩ మంది ముసల్మానులును, ౧౩౦ మంది హిందువులునుకడతేరిరి. ౭ పాఠశాలలనుండిమాత్రము పరీక్షకుపోయినవారిలో ఎక్కువమంది హిందువులును తక్కువమంది మహమ్మదీయులునుకడతేరిరి. ఒక్కఖమ్మం పాఠశాలనుండి పరీక్షకువచ్చినవారిలో రెండుమతములవారలసంఖ్యలును సరిసమానములుగనుండెను. ఆర్ట్సులో సంపూర్ణముగా ఉత్తీర్ణులైనవారిలో ౨౫ మంది మొదటితరగతియు, ౧౦౫ మంది రెండవతరగతియు, ౧౩౫ మూడవతరగతియు పొందియుండిరి: థియాలజీ మెట్రిక్యులేషనులో ౬ మంది రెండవతరగతి—౪ మంది మూడవతరగతి. స్త్రీలకాలేజినుండి ఒకరుపోయికడతేరిరి. ఖాస్గీగా ౫ గురు బాలికలుపోయి అందరు డింకి కొట్టిరి.

ఇంతవరకు క్రొత్తనిబంధనలక్రింద జరిగినది చెప్పబడెను. ప్రాతనిబంధనల క్రింద థియాలజీ మెట్రిక్యులేషనులో ౪ పాఠశాలలనుండి ౯ మందిపేర్లు రిజిస్టరుచేయబడెను. అందరును పరీక్షనిచ్చిరి. వారిలో ౨ మంది రెండవతరగతిలోను, ఒకరుమూడవతరగతిలోను కడతేరిరి. విడిస్కూలులకు ౯ మందిహాజరైరి. ౫ మందికడతేరిరి. ఈ మొత్తముకడతేరిన ౯ మందియు మహమ్మదీయులే. ఈ మొత్తములో ఖాస్గీగారిజిస్టరైన ౪ గురు సంపూర్ణపరీక్షకు హాజరుకాగా వారిలో ఇరువురు రెండవతరగతిలో గెలిచి తక్కినవారు డింకికొట్టిరి. విడిస్కూలులో ఇరువురు ఖాస్గీగాపోగా ఒకరుకడతేరిరి. ఇక ఆర్ట్సులో పాఠశాలలనుండియు, ఖాస్గీవిద్యార్థుల్ని ౨౭ వర్గములుగా పేర్లు రిజిస్టరుచేయబడెను. మొత్తము ౨౪౩ మందిరిజిస్టరుచేయబడిరి. వారిలో ౯౩ మంది ఖాస్గీగావచ్చినవారు. ఈఖాస్గీవారిలో ఒకడు పరీక్షకుహాజరుకాలేదు. పరీక్షకుహాజరైన ౨౪౨ మందిలో ఒకడు మొదటితరగతిలోను, ౧౨ మంది రెండవతరగతిలోను, ౪౬ మందిమూడవతరగతిలోను ఉత్తీర్ణులైరి. ఇందులో స్త్రీలవిషయము ఏమనగా స్త్రీలకాలేజీనుండి ఇరువురు పరీక్షకుపోయి ఒకరునుకడతేరలేదు. ఖాస్గీగాఒక బాలికపోగా ఆమెఅదృష్టమున్నంతేఅయ్యెను. విడిపడ్డస్కూళ్లు మిగతపాఠశాలలలో చదివినవారలు ౩౯ మందియు, ఖాస్గీగాచదివినవారలు ౭౧ మందియుహాజరైరి. మొదటిరకములో ౨౭ మందియు, రెండవరకములో ౪౪ మందియు ఉత్తీర్ణులైరి మొత్తముమీద పాఠశాలలలోచదివినవారలు ౪౯ మంది ముసల్మానులును ౨౫ మందిహిందువులును. ఖాస్గీవారిలో ౩౪ మంది ముసల్మానులును ౨౩ మంది హిందువులును ఉత్తీర్ణులపట్టికకెక్కిరి ౫ వర్గములలో ఉత్తీర్ణులలో హిందువులేయెక్కువమంది; ౭ వర్గములలో హిందూముసల్మానులసంఖ్యలు సమానములు.

ఇంటర్మీడియేటు:—

ఇందుథియాలజీ సంపూర్ణపరీక్షకై ఒకటే కళాశాలనుండి ౫గురురిజిస్టరై అందరును పరీక్షకు కూర్చుండిరి. ఒకరు మొదటితరగతిలోను, ఇంకొకరు ౨వతరగతిలోను కడతేరిరి. విడిపడ్డస్కూలలో ఒకరుహాజరై కడతేరిరి. మొత్తము ముగ్గురును ముసల్మానులే.

సైన్సులో అరు కళాశాలలనుండి ౨౦౩ మంది పేర్లు రిజిస్టరయ్యెను. వారిలో ౧౯౯ మంది పరీక్షకుపోగా ఇరువురు మొదటి తరగతిలోను ౨౫ మంది రెండవతరగతిలోను, ౪౧ మంది ౩వ తరగతిలోను కడతేరిరి. విడిపడ్డస్కూలలో ౨౩ మంది పరీక్షనిచ్చి ౯ మంది కడతేరిరి. మొత్తములో ౪౧ మంది మహమ్మదీయులును, ౩౬ మంది హిందువులును కడతేరిరి.

ఆర్ట్సులో మొత్తము ౧౫౪ మంది పేర్లు రిజిస్టరయ్యెను: ౧౫౦ మంది పరీక్షకుపోయిరి. ౨౯ మంది రెండవతరగతిలోను, ౯౧ మంది మూడవతరగతిలోను కడతేరిరి. ౩౧ మంది విడిపడ్డస్కూలలో పరీక్షనిచ్చి ౧౬ మంది కడతేరిరి. మొత్తము ౪౯ మంది, ముసల్మానులు ౩౪ మంది హిందువులు కడతేరిరి. సైన్సులో ముగ్గురు స్త్రీలును, ఆర్ట్సులో ఒక్కతెయు పరీక్షకు హాజరగుట మాత్రమే పేర్కొనదగినది. ఆర్ట్సులోమాత్రము ౪ గురు ఖాస్గీగా రిజిస్టరై ముగ్గురు పరీక్షకు హాజరైరి, అంతే. విడిపడ్డస్కూలలో ౪ గురుఖాస్గీగా హాజరుకాగా ఒకరు కడతేరిరి.

బి.ఏ. పరీక్షలు:—

ఇందు థియాలజీలో ఇరువురు రిజిస్టరైరి. వారిరువురు పరీక్షనిచ్చిరి. ఒకరుమాత్రమే కడతేరిరి. విడిపడ్డస్కూలకు ఇరువురు పూర్వవిద్యార్థులు పోయి ఇరువురును కడతేరిరి. సంపూర్ణపరీక్షలో ఒకరు రెండవతరగతిలో కడతేరిరి.

ఆర్ట్సులో సంపూర్ణపరీక్షకు ౯౧ మంది క్రొత్తవిద్యార్థుల పేర్లును, ౨౨ మంది పూర్వవిద్యార్థుల పేర్లును రిజిస్టరయ్యెను. మొదటిరకములో ౭౯ మందియు, రెండవరకములో ౨౧ మందియు పరీక్షకు హాజరైరి. మొదటిరకంవారిలో ఒకరు మొదటితరగతిలోను, ౧౫ మంది రెండవతరగతిలోను ౩౫ మంది మూడవతరగతిలోను ఉత్తీర్ణులైరి. రెండవరకములో ౭ మంది మూడవతరగతిలోను కడతేరిరి. విడిపడ్డస్కూలకు ప్రాతవిద్యార్థులు ౧౯ మందిపోయి ఇరువురు కడతేరిరి. మొత్తముమీద ౪౫ మంది ముసల్మానులును ౧౭ మంది హిందువులును ఆర్ట్సు బి.ఏ. లో కడతేరిరి.

సైన్సులో ౭ మంది క్రొత్తవిద్యార్థుల పేర్లు రిజిస్టరయ్యెను. వారందరు పరీక్షకుపోయిరి. అందులో ఇరువురు రెండవతరగతిలోను ఇరువురు ౩వ తరగతిలోను కడతేరిరి. రిజిస్టరుచేయబడిన ౯ మంది ప్రాతవిద్యార్థులలో ౯ మంది పరీక్షనిచ్చి ఒకరు రెండవతరగతిలోను, ఒకరు ౩వ తరగతిలోను కడతేరిరి విడిపడ్డస్కూలకు ఒక ప్రాతవిద్యార్థిపోయి కడతేరెను. మొత్తము పై ౪ గురు ముసల్మానులు, ముగ్గురుహిందువులు ఉత్తీర్ణులు. కడతేరిన ప్రాతవిద్యార్థులలో హిందువులసంఖ్య ఎక్కువయైయున్నది.

యం.ఏ. పరీక్షలు:—

ఇందు మొదటి ఏటిపరీక్షకు ౭ మంది రిజిస్టరై, అందరును పరీక్షనిచ్చిరి. ౫ గురు కడతేరిరి. అందులో ౪ గురు ముసల్మానులు, ఒకరు హిందువు. ఫైనలులో ౪ గురు హాజరై ఇరువురు రెండవతరగతిలోను, ఇరువురు మూడవతరగతిలోను కడతేరిరి. అందరును ముసల్మానులే.

ఇట్లే ఇంకను పరిశీలించిన ఒక్క యల్ యల్. బి. ఫైనలులో దప్ప తక్కిన సైన్సు, యంజనీరింగు, ఉపాధ్యాయవృత్తి శిక్షణము, వైద్యములలో అన్నిటిలోను ఉత్తీర్ణులైనవారిలో హిందువులసంఖ్య తక్కువగాను ముసల్మానులసంఖ్య ఎక్కువగాను గలదు.

పాఠ్యవిషయనిర్ణయములు

యం. యస్సి. భౌతికశాస్త్రము, వృక్షశాస్త్రము, శాస్త్రములలో మార్పు అంగీకరించబడెను. వృక్షశాస్త్రములలో జంతుశాస్త్రములోను, యం. యస్సి. తరగతులు పెట్టబడెను.

ఇంగ్లీషులో విద్యార్థులు వెనుకబడియుండుటజూచి ఆస్థితి బాగుచేయుటకు తగినఏర్పాటుచేయబడెను.

ఇతరములు

౫ గురు ఈ విద్యాపీఠపు ప్రొఫెసర్లును, ఇరువురు బైటివారలును ఉపన్యాసాలిచ్చిరి. పరీక్షలలో మార్కులిచ్చుటలో జరుగు కొరతను తగ్గించుటకై మెట్రిక్యులేషనుకు ఒకమోడరేటరుబోర్డును ఆగతన పైతరగతులకు ఒకబోర్డును ఏర్పాటుచేయబడెను.

తర్జుమాశాఖ

ఈశాఖకైరూ. ౧,౯౪౦౩౪-౭-౯ లు ఖర్చు విభిన్న విషయములలో ౪౬ పుస్తకములుతర్జుమా చేయబడుచుండెను. సాంకేతిక పదసృష్టి సంఘమువారు ౧౬౬ సార్లు సమావేశమైరూ. ౩౯౧౫ ల ఖర్చుతో ౪౨౫౪ సాంకేతికపదములను సృష్టించిరి. ముగ్గురికి సాహిత్యగౌరవవేతనములు [Literary Pensions] ఇవ్వబడుచుండెను. కొందరు సాహిత్యవిషయములను చదువుచుండిరి, కొందరు గ్రంథముల వ్రాయుచుండిరి.

నిజామియా అబ్జర్వేటరీ విస్తరించబడెను.

యూనివర్సిటీ ప్రెస్సు

దీనికై ౨౨౪౯౦-౧౨-౨ లు ఖర్చు అయ్యెను. ౫౪౩ పుస్తకములు అచ్చు అగుచుండెను. ౫౨౯౦ పుటలు వ్రాయబడియుండ ౨౨౪౦ పుటలు అచ్చుఅయ్యెను. ఇవిగాక ఈప్రెస్సు విద్యాపీఠ కార్యాలయములకు కావలసిన ౨౯౨౧ పుటలనుకూడ అచ్చువేసియిచ్చెను.

నివేదికకు అనుబంధముగా గణితము, రసాయనశాస్త్రము, వృక్షశాస్త్రము, చరిత్ర, అరబ్బీ, పార్సీలలో చేయబడుచున్న పరిశోధనలు తెలుపబడినవి. సంస్కృతములో హరిహరశాస్త్రి గారు సొంతముగా ఒకకావ్యమేమో వ్రాసినారని చెప్పబడినది. తెలుగులో ఆర్. సుబ్బారావు (అసిస్టెంట్ ప్రొఫెసర్) గారు "తపతీ సంవరణము" అనుదానికి సంపాదకులుగనుండిరట.

* * *

ప్రభుత్వ విమర్శ

ఈనివేదికపై ప్రభుత్వమువారు విమర్శించుచు పరిశోధనలలో చాలమంది శ్రద్ధచూపుచున్నందునను, విద్యార్థులసంఖ్య పూర్వసంవత్సరముకంటె హెచ్చినందునను [౫-౬౫౬ నుండి ౬-౬౬౬] నిజామియా అబ్జర్వేటరిలో అభివృద్ధి జరిగినందునను సంతోషము గల్పుచు—తర్జుమాశాఖయొక్కయు, ప్రెస్సుయొక్కయు పని తృప్తికరముగలేదని విచారపడినారు. పూర్వసంవత్సరములో ౫౭ పుస్తకములు తర్జుమాయగుచుండ ఈసారి ౪౭ మాత్రమే నాయని అడిగినారు. ౧౩౪౨ ఫ.లో ౭౦ పుస్తకములు తర్జుమా పూర్తియైయుండ ఈసారి ౧౭ మాత్రమే పూర్తిఅయినవి. ౭౭ పుస్తకములు అచ్చుకాపోగా ౧౫ మాత్రమే పూర్తిఅయ్యెను. ఈ ప్రెస్సుకై పెట్టిన ఖర్చుతో పోల్చిచూడ దానివల్ల వచ్చిన ఆదాయము ఒక లెక్కకు రాదు.

బజారు ధరలు

వడ్డెరామన్నగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౫-౬-౧౩౪౫ ఫ.

			పల్లా ౧౬ రు. అ. పై.
బన్సీ గోధుములు		,,	౧౬-౧౬-౧౭
గోధుమలు తెలాల్య మొ॥		,,	౧౩-౧౪
బియ్యము సోమ్నాల క్రొ॥ మొ॥		,,	౧౪-౧౪౫
,, వానకరాలు క్రొత్తవి			౧౪-౧౪౫
,, డిటో పాతవి		,,	౧౬-౧౮
,, చిత్రిసాంబాములు క్రొత్తవి		,,	౧౫-౧౫౫
,, రామసాగరాలు క్రొత్తవి		,,	౧౩౫-౧౪
,, డిటో	పాతవి	,,	౧౪-౧౪౫
,, హంసడీలు మొదలు		,,	౨౫-౨౭
కందులు	పెద్దవి	,,	౯౫-౯౫
కందిపప్పు	పెద్దది	,,	౧౪౧-౧౪౫
పచ్చపెసలు		,,	౯-౯౧
పెసరపప్పు		,,	౧౪-౧౪౫
నల్లపెసలు		,,	౮-౭
మినుములు		,,	౭౫-౭౧
మినప పప్పు		,,	౧౪౧-౧౪౫
ఉలవలు		,,	౬౫-౬౧
జొన్నలు		,,	౭౫-౯
తెల్ల సెనగలు		,,	౧౧౫-౧౨
సెనగలు	క్రొత్తవి	,,	౧౦-౧౦౧
పుప్పు		,,	౧౨౫-౧౨౧
తవుడు		,,	౩౫౭-౪
పత్తిగింజలు		,,	౬౦-౬౫
అలచందలు		,,	౭౫-౭౧
ఆవాలు		,,	౮-౮౧
ఒటానాలు		,,	౮౫-౭౫
తెల్లనువ్వులు		,,	౨౨౫-౨౩౧
బెల్లము		,,	౧౧౧-౧౨
ఎఱ్ఱ చక్కెర		,,	౧౫౧-౧౪
తెల్ల చక్కెర	శేరంకి	,,	౧౭౫-౧౦
మదరాసు చక్కెర	,,	,,	౧౩-౧౩౫
వేరుసెనగ	చిన్నవి	,,	౧౬౧-౧౮
పసుపు		,,	౧౪-౧౫
మిరప కాయలు మొదలు		,,	౧౬-౨౪
చింతపండు క్రొ॥ మొ॥		,,	౧౯-౨౦
కొంతులు మంచివి ౧౬ శేర్లకు		,,	౨౫-౨౫౭
అల్లం	౧౨ శేర్లకు మొదలు		-౨
[illegible]	౪౦ శేర్లకు		౪౦
ఉల్లిగడ్డ	పల్లా	౧౬	౫౫-౬
యెల్లిగడ్డ		,,	౧౫-౨



శాస్త్రిగారు- - సోమయాజులు గారు, బాగా రా? సబ్బు, పొట్లాలలో కూడా బహు వాసాలు ఎంపుచున్నారు

సోమ:- యేం సబ్బు యేది చూతవి.

శాస్త్రి - యిదిగో

సోమ:- యిదా, యింకేం, జగమెరిగిన బ్రాహ్మణుడికి జందెం మెందుకన్నట్లు, యీ చాందు బీబీ సబ్బును దాని ఫలితాన్ని యెరగని వారెవ్వరు?

శాస్త్రి:-అయితే, మీ కెవరవు చాందు బీబి వాడేరా

సోమ:-నేను చిరకాలము నుంచి చాందు బీబినే, దీన్నే వాడుతున్నాను.

శాస్త్రి.-అయితే, మీ కేమైనా ఒహుమతి వచ్చిందా?

సోమ:- అహో మూడుసార్లు పరిపడి రూపాయలనోట్లు, రెండుసార్లు నూరురూపాయల నోట్లు వచ్చాయి

శాస్త్రి:-అయితే, పొట్లము చింపేటప్పుడు జాగ్రత్తగా చింపాలి

సోమ - నిజమేనండి లేకపోతే, ప్రజంటునోటు పాడైపోతుంది

మాకు అనేకులు ఏజంట్లు కావలయును.

దౌలత్ సబ్బు ఫ్యాక్టరి

దారిబజా, సికింద్రాబాద్.

వేరుసెనగనూనె	౧౨ శేర్లు	౩౫-౪
చింతపండు పాతవి		౧౭౫-౧౯౫
కుసుమలు		౧౧-౧౫౫
కుగడ్డివిత్తులు		౧౨-౧౨
లంకలు		౭౫-౯౫
లంకపప్పు		౧౦-౯౫
లంకపిండి		౧౧-౧౧౫
ధనియాలు		౧౫
కోమ		౧౫౭

హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్షూరెన్సు సొసైటి లిమిటెడ్

వారి

కొన్ని విశేషములు

౧. చిన్నకిస్తులు పెద్ద సౌకర్యములు.
౨. ౧౦౦ మొదలు ౧౦,౦౦౦ వరకు పట్టా.
౩. తనఖా—నిర్గాని సరెండరువారిటి
౪. గౌరవ డైరెక్టర్లు
౫. ప్రభుత్వము వారి స్టాంపుడ్యూటి లేదు.
౬. వ్యవస్థ వ్యయములు చాల తక్కువ.
మీరుకూడా మా సొసైటి పట్టాకొని ఎంతో ఎక్కువలాభము పొందగలరు. ౩

సెల్ఫ్ యింగ్లీషు స్టడి

అను తెలుగు పుస్తకము

ఉపాధ్యాయులు లేకనే యింగ్లీషువృత్తింపములు వ్రాయుటకును, చదువుటకును, మాట్లాడుటకును ౨ నెలలలో సులభముగా నేర్చుకొన వచ్చును. ౪౪౦ పేజీలు గల పుస్తకం.

వెల రూ ౨-౦-౦

తపాలు చార్జీ ౦-౯-౦

వి. యస్. చంద్రాలంపుకో.,
తులసింగం లేన్
సాహుకార్పేట, మద్రాసు.



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టినిచ్చును, బలమును, ఆరోగ్యమును నిచ్చును.

అన్నిస్థలములందు దొరకును.

ప్రొప్రయిటరు —

కె. టి. డోంగ్రే అండ్ కో

గిర్గాం-బొంబాయి.

కాలు తెగ గొట్టవలెను

లేనియెడల శరీరమంతయు చెడిపోవును

నా తల్లియొక్క కాళ్లు, చేతులయొక్క వ్రేళ్లలో రెండు సంవత్సరములనుండి కురుపులు లేచి రసికారుచుండెను. ఏమందువల్లను లాభము లేకుండెను. కాలిని తెగ గొట్టినయెడల శరీరము చెడిపోకుండ కాపాడబడునని డాక్టరులభిప్రాయమిచ్చిరి. చివరకు నేను "పండిత్ జవాహర్ లాల్, హకీంలఖ్నవి, చౌక్ మైదాన్, చార్ మినార్, హైదరాబాదు(దక్కన్)" వారియొక్క "మనోహార్ సాల్వ్"ను (రెండురూపాయలు) "నారజఖ్మరం"ను (ఒకరూపాయ) రెండుమాసములవరకు వాడితిని. దీనివలన మాతల్లిగారికి పూర్తి ఆరోగ్యము కుదిరెను మరియు కాలినినరుకు అవసరము కలుగలేదు.

రాంచందర్ శుక్ల, దారోగా రాజా బహదూర్ సేట్ బన్సీలాల్ మోతిలాల్జి
పోమాజికూడ మోతీభవన్.
హైదరాబాద్ (దక్కన్)

నిజాంరాష్ట్రముయొక్క గత ౨౫ ఏండ్ల అభివృద్ధి

రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారి బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసము

మన శ్రీ ఘ. వ. నిజాం ప్రభుత్వపు అర్థికమంత్రి రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారు ప్రభువుగారితోకూడ ఢిల్లీకిపోయినందున, అక్కడనే ౧౭ మార్చినాడు ఢిల్లీ బ్రాడ్‌కాస్టింగు స్టేషనులో మన ప్రభువుగారగు శ్రీ ఘ. వ. నవాబ్ సర్ మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ బహాదర్ గారి పరిపాలనకాలములో, తమ అర్థికమంత్రిత్వమునందు నిజాంరాష్ట్రము పొందిన అభివృద్ధిని భారతదేశమున కంతటికి తెల్లడియగునట్లు భాషించి ప్రయోజనమును పొందించినవారైరి.

మొదటవారు మనరాష్ట్రముయొక్క విస్తీర్ణము ౮౨౬౯౮ చదరపు మైళ్లనియు, ఇది ఇంగ్లెండు, స్కాట్లెండు దేశములు కలిసినచో అగు విస్తీర్ణమునకు సమానమనియు, ఇదంతయు బరోడాను చేర్చుకొనకయేననియు విస్తీర్ణముయొక్క గొప్పతనమును చెప్పిరి. ఇప్పుడు ఈరాష్ట్రములో ౯౨౦౦ చదరపు మైళ్ల అడవులున్నవనియు, అంతేగాక బంగారము—ముఖ్యముగా బొగ్గు—మున్నగు ఖనిజపదార్థ సంపదయుగలదనిరి. వ్యవసాయములో ప్రపంచము యావత్తుయొక్క ఆముదము పంటలలో అయిదింట మూడు పాళ్లు నిజాంరాష్ట్రమునందే నున్నదనిరి.

ఇకనక్కడి జనులవిషయము చెప్పుచు, మొత్తము ౧౪౫ లక్షలలో ౭౫ లక్షలు తెలుగుమాట్లాడువారనియు, ౩౭ లక్షలు మహారాష్ట్రము మాట్లాడువారనియు, ౧౬ లక్షలు కన్నడము మాట్లాడువారనియు, ౧౫ లక్షలు ఉర్దూ మాట్లాడువారనియు చెప్పి, ఈ భాషావైవిధ్యములో మనరాష్ట్రమును స్విట్జర్లెండు దేశముతో పోల్చిరి.

ఇట్లుపోల్చి, హైదరాబాదు త్రిభిన్నమయిండియు ఏకమునందు జనియించినదని చూపుటకై ఇండియా చిరకాలముగా ప్రాక్పశ్చిమదేశముల కాలేజాను ఏర్పరచిన ఆంగ్లవిద్యావిధానము వల్లేయుండుటయా లేక దేశీయావసరముల కనుకూలముగ దానిని సంస్కరించుటయా అని డోలాయమానచిత్తవృత్తిలోనుండ, హైదరాబాదురాష్ట్రము, సురమునకిని, తాను త్రోవమార్చెనని, ఈరాష్ట్రపు ఉన్నతవిద్యను ముసల్మానులకేకాకుండ హిందువులకును ఉర్దూభాషలోనే నేర్పవలెనను పద్ధతిని స్థాపించినదని—అనిరి, ఇంజనీరింగు వైద్యము, సైన్సు, నియాంజనీరింగు గ్రంథములను ఉర్దూలోనికి తర్జుమా చేయుటను ఏర్పాటు చేయబడినదనియు ఇప్పటికి ౩౫౦ గ్రంథములు తర్జుమా అయినవనియు ఇప్పుడువరకు ౧౧౧ గ్రంథముల తర్జుమా జరుగుచున్నవనియు చెప్పిరి. అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇంగ్లీషును తప్పనిసరిగా చూడలేదనియు, అందులో మానవుని కలచరమునకు విజ్ఞానముయొక్క ప్రధానాంశము ఉండుటవలన, అదినిర్బంధముగ నేర్పదగిన రెండవభాషగా నిర్ణయించబడినదనియు చెప్పిరి.

ప్రాథమికవిద్య

ప్రాథమికవిద్య ఉచితముగ నొసగబడుచున్నదని చెప్పి, పాఠశాలలసంఖ్య వేయినుండి ౪౭౪ వేలకును, విద్యార్థులసంఖ్య ౩౦౧౧౦ నుండి ౩౭౦౦౦ లకును, పన్నులకై ప్రభుత్వపుఖర్చు ౫౪ లక్షలనుండి (౧౯౧౧లో) ౨ కోటికంటె ఎక్కువకును పెరిగినదనిరి.

ఇక విద్యావంతుల నిరుద్యోగిత్వమును తొలగించుటకై ఇప్పుడుండు విద్యావిధానము నంతయు పూర్తిగమార్చవలెనని "కేంద్రవిద్యాసంఘము" (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్) వారు గత డిసంబరులో సూచించినది, తాము హైదరాబాదులో పొందిన అనుభవము చే యిదివరకేకనిపట్టి ౧౯౨౫ లోనే సూచించియుంటిమని, అనూచనముగా తెలియబరచిరి.

స్త్రీలు

అంతేగాదు, మా స్త్రీలుగూడ మంచి అభివృద్ధిలో నున్నారనిచెప్పుచు, ఈ ౨౫ ఏండ్లలో స్త్రీలకొఱకు ౫౦౦ ప్రాథమిక పాఠశాలలు ౧౧ సెకండరీపాఠశాలలు, ట్రెయినింగు స్కూళ్లనుండి ౭౩౩ ప్రాథమిక పాఠశాలలు, ౨౫ సెకండరీపాఠశాలలు, ౪ ట్రెయినింగు స్కూళ్లు, ౪ స్పెషల్ స్కూళ్లవరకు పెరిగెననియు, ఇట్లు విద్య పెరుగుటచే మా స్త్రీలు క్లబ్బులు, సంఘములు, క్షేమకేంద్రములు (వెల్ఫేర్ సెంటర్స్) ఏర్పాటుచేసికొనుచు సంఘములో స్త్రీల ప్రాముఖ్యత గుర్తించబడునట్లు పోరాడుచున్నారనియు చెప్పిరి.

ప్రభుత్వవిధానము

రాజ్యాంగములో మొగలాయి కాలమును జ్ఞప్తికి దెచ్చు ఆచారములను మార్చక, మంత్రివర్గము సరిపాలించు పద్ధతిని ప్రభువుగారు ౧౯౧౯లో ఏర్పరచిరనియు, ఇందులో ప్రాచీనకాలపు గొప్పతనమేమియు లేకపోయినను జీవితకాలమంతయు ప్రభుత్వోద్యోగములనే అశ్రయించియున్న వారుకూడ గలరనియు చెప్పిరి. శాసనసభలో అధికారసభ్యులు హెచ్చుమువచ్చినట్లు కటుచేయబడుచున్నదనిరి. ఇంకా జిల్లాలలో స్థానిక పాలనకు మంచి ఏర్పాట్లున్నవని విపులముగా చెప్పుచు, ఇటీవలనే హైదరాబాదు కార్పొరేషను బొంబాయి కార్పొరేషను పద్ధతిననుసరించి సంస్కరించబడి, అందలి అనధికారసభ్యుల సంఖ్య ఎక్కువ చేయబడి—ఈవిధముగా ఈరాష్ట్రీయులకు స్థానిక స్వపరిపాలనమందు శిక్షణ ఇయ్యబడుచున్నదనిరి. నగరాభివృద్ధిశాఖ చేయుపనులను సూచించిరి. జిల్లాలలో లోకల్ఫండులవిషయము చెప్పి, గ్రామమునకు ఈరాష్ట్రములోగల స్థానమును బోధించుటకై విలేజి పంచాయతులు ఏర్పాటు చేయుచున్నామని సూచించిరి.

న్యాయశాఖ

న్యాయశాఖ కార్యనిర్వాహకశాఖనుండి వేరుచేయబడినదనియు; ఉన్నత న్యాయస్థానముయొక్క స్వాతంత్ర్యము ప్రభువుగారి ఫర్మానుచే సురక్షితమై యున్నదనియు చెప్పిరి.

స్వపరిపాలనములో గ్రామ్య న్యాయ పంచాయతులు, విచారణలు గ్రామస్థులకు తెలుపుటయేగాక మార్కెట్టులుకూడ ఒకటి చేయబడినవనిరి.

అనేక సంవత్సరములుగా రాష్ట్రాదాయములో మిగులుచుండిన ద్రవ్యముతో క్షామనిధి నేర్పరచి అందుండి కొన్ని ప్రాంతములందు బావులు త్రవ్వించబడుచున్నవనిరి. ఇప్పటికి ౧౨౦౦౦ మించిన బావులున్నవి. క్షామనిధి ౨ ౨/౩ కోట్లు గలదు.

౩౦౦౦ మైళ్ల రోడ్లు, ౧౩౦౦ మైళ్ల రైలుమార్గము గలదనియు, మోటారుబస్సులుకూడ ప్రభుత్వముచే నడిపించబడుచున్నవనియు, ఇటీవల కొంతకాలమునుంచి బొంబాయినుండి హైదరాబాదునకు విమానములు నడచునట్లు ఏర్పాటు చేయబడినవనియు, విమానప్రదేశ ఏర్పాట్లు యింకను వృద్ధిచేయుచున్నామనియు చెప్పిరి.

పురాతనశాఖ నిధిని గూర్చి చెప్పి, ౧౯౧౪లో క్రీస్తుపూర్వ ప్రసిద్ధస్థలము ఇటువంటి బహుమానము పొందినవని, అజంతా గుహలయొక్కయు, ఎల్లోరా గుహలయొక్కయు సంరక్షించబడిన వరంగల్లు మున్నగు వాటియొక్కయు, ప్రాచీనకళను పునరుద్ధరించుటను ప్రయత్నము చేయబడుచున్నదనిరి. వరంగల్లులో ప్రాచీనకాలమున ఖ్యాతిగాంచిన కాగితపు పరిశ్రమ పునరుద్ధరించబడినదనియు, ఆకాగితములు ఇపుడు ప్రభుత్వపు పత్రములకేగాక క్రిస్మస్ కార్డులకును వాడబడుచున్నవనిరి.

అర్థశాఖ

అర్థశాఖ చేయుచున్న పనులను చెప్పి, అశాఖవారు సంరక్షించిన ప్రాచీన హిందూముసల్మాను శిల్పపద్ధతులను మేళవించి ౧౯౧౦ ఎ...

స్వాతంత్ర్యము—



పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీతము లేక మంచికమీషను	4. శాశ్వతోద్యోగము
2. పరంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రావిడెంటుఫండు లాభములు	6. మీ జయమునకు కావలసిన అవసరము

ఈ విజయము స్థిరము

వలననగా:—మా పట్టాలు రద్దుకానేరవు.

అతిరిక్త లాభములు ప్రతి పట్టాకునుగలవు.

స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మిక ప్రమాదముల వలన లాభములుగలవు.

మా నిశ్చలత్వము నిస్సందేహము.

పాలిసీలు వారినాగాములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. జి.

అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్

బ్రాంచి: హనుమకొండ

శ్రీ ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

వ్యాపారసంస్థలకు మైలేజి కూపన్లు

వ్యాపార సంస్థల ప్రతినిధులకు, అవసరమగు ధ్రువపత్రమును(సర్టిఫికేటు) దాఖలుచేసినచో, 3,000 మైళ్ల ప్రయాణము చేయుట కుపయోగించు మొదటి రెండవతరగతుల మైలేజకూపను బుక్కులు సికింద్రాబాదు స్టేషను సూపరింటెండెంటుచే 1936 ఏప్రిలు 1 వ తేదినుంచి తగ్గింపురేట్లపై యివ్వబడును.

మొదటితరగతి మైలేజకూపనుబుక్కు ఖరీదు రూ. 280 రెండవతరగతి మైలేజ కూపనుబుక్కు ఖరీదు రూ. 140లు.

కూపనుబుక్కులు ఏరోజునుంచినైనను యివ్వబడును. అవి యిచ్చినరోజునుంచి ఆరునెలలవరకు చెల్లును.

జి. ఐ. పి., యం. యస్. యం. బి. బి. సి. ఐ., బి. ఎ. అండ్ సి. ఐ. రైల్వేలవరకు లోకలు బుక్కింగులోను, త్రూబుక్కింగులోను టిక్కెట్లు నిచ్చుటకై అంగీకరించబడును.

ఉపయోగించబడని లేక గడువుతీరిన కూపన్లు పయికము ఎట్టి పరిస్థితులందుగాని తిరిగియివ్వబడదు.

ఇంకను వివరములకు సికింద్రాబాదు స్టేషను సూపరింటెండెంటుగారిని కనుగొనవచ్చును.

సి. ఓ. యస్సు ఆఫీసు,
సికింద్రాబాదు-దక్కన్
తేది 14 మార్చి 1936

చీఫ్ కమర్షియల్ మేనేజరు

(అడ్వర్టయిజ్‌మెంట్)

...కాలభూమిలో ఉస్మానియా విశ్వవిద్యాలయపు భవనములు నిర్మించబడుచున్నవనిరి.

ఆదాయము, వ్యయము

భూమిపన్ను, నీటిపన్ను మొదలైనవానితో నాధనముగల ప్రభుత్వముయొక్క ఖర్చులను, చేయబడిన అభివృద్ధికార్యములను బట్టి తప్పక యేఅనిచెప్పిరి. కస్టమ్సుపన్ను నూటికి ౫ కంటె మించలేదనిరి. ఇంతతక్కువపన్నుతో ఇతర దేశములలోవలె ఆదాయపుపన్ను లేకుండ ౨౦ కోట్లవరకు మిగిలించుకొనగల్గుటకు ముఖ్యకారణము తమఆర్థికవిధానమేనని దానిని నిర్వచించిరి.

మతములలో సమదృష్టి

ఈరాష్ట్రములో హిందూముసల్మానులు సమానముగా చూడబడుచున్నారనుటకు ౧౯౩౩లో ప్రభువుగారు లిఖించిన మతములు నొకరి మీముని ప్రకటించుటకై అనుగ్రహించిన ఫర్మానును, ౧౯౨౫లో గోహత్యను నిషేధించుటకై ఒసగబడిన ఫర్మానును తెలిపిరి.

ముగింపు

ముగించుచు ఈరాష్ట్రీయులందరు తాము అందరకు ఒక్క ప్రభువు బిడ్డలుగా, ఒక్క రాష్ట్రపువారుగా తలచుచు ఐకమత్యము కలిగియున్నారని తలచుచున్నారని చెప్పి, రాష్ట్రము ఫెడరేషనులో చేరిన తర్వాత రైళ్లు, టపాలు, టెలిఫోన్లు మున్నగు సౌకర్యములవల్ల మానవభావములు ఒకచోటనుండి మరొకచోటికి సులభముగా ప్రయాణమగుచు యావద్భారతదేశముయొక్క భావిగతిని నిర్ణయించగలవనిరి.

భారత జాతీయోద్యమ ప్రవాహములో

వివేకానంద సందేశ తత్వము

౧౨వ పేజి తరువాయి.

పదగిన విషయములు, మంచి సంతానము కను విధము, శిశుపోషణవిధము బోధించుటకు సందేశించెను. మనదేశమునకిపుడు నిజమైనసన్యాసులు ఎక్కువమంది కావలసియున్నదని తలచిరి. ఎవడు నిజమైనసన్యాసి? తనకుటుంబభారమేమియు అంటుకొనకుండునట్లు బ్రహ్మచర్యమందే సన్యసించి, "సర్వేభద్రాణిపశ్యంతు సర్వేసంతునిరామయాః। సర్వేచసుఖినస్సంతు మాకశ్చిద్దుఃఖమాప్నుయాత్॥" (అందరు మంగళములను పొందెదరుగాక. అందరును నిరోగులగుదురుగాక. అందరును సుఖమనుభవింతురుగాక. ఒకనికిని దుఃఖము రాకుండునుగాక!) అను ఆశీస్సు దిశల పొంగుపడువారలు. ఇట్టి సన్యాసులకును వివేకానందస్వామి కళాశాలలోని విద్యార్థులకు పెట్టినపనినికూడ పెట్టెను. వివేకానందుని ఆదర్శము జనులందరును దృఢకాయులును, దృఢచిత్తులును, సదానందులును అగునట్లు చేయుటయే. అతడు అందరికిని ముక్కుమూసికొని జపము చేయవలెనని బోధించలేదు. భారతదేశము చిరకాలము అగతికదశననుభవించి ధైర్యమును ఆత్మవిశ్వాసమును, చురుకుదనమును గోల్పోయి స్తబ్ధమైయున్నది. ఇది తమోలక్షణము. అట్టివారు, అగుణమునకు రెండవమెట్టుఅగు రజోగుణములో నడుపనిదే సత్వగుణమును అభ్యసించుటకు అర్హులు గారు. కనుక భారతీయులిపుడు రజోలక్షణమగు చురుకుదనమును, ప్రాపంచిక సుఖసాధనయత్నములను చేసి సుఖమనుభవించవలెను. పాశ్చాత్యదేశములు ఇట్టి భౌతిక సుఖముల ననుభవించుచున్నవి. కాబట్టి వారలకు సత్వగుణము అవసరము, అదిగాని భౌతిక సుఖములకై వారుచేయు అన్యాయకృత్యములను అంతమొందించజాలదు. కనుకనే వివేకానందుడు పాశ్చాత్యదేశములలో వేదాంతము బోధించెను. భారతీయులకు మాంసముతిని, శక్తిపట్టి యుద్ధము చేయుటకుకూడ నేర్చుకొనియుండవలెనని చెప్పెను. భారతీయుల శిశుజననము పారద్రోలుటకై ప్రతిమానవునియందును భగవంతుని అంశముగలదు, అయితే అది సుషుప్తనిప్పుకణికవలెనున్నది-అను తత్వ సందేశమును ఎలుగెత్తి ఘోషించెను. భావిసంతతి ఆదర్శసంతతి గనుండుటకై తల్లిదండ్రులు తమయందు సకలశీరగుణములకాలవాలమైన భగవంతునిఅంశము గలదను దృఢవిశ్వాసముతోనుండి, తమశిశువులను అట్టి భగవదంశము గలవారేయని తెలిసికొనినమ్మి శిశుసంరక్షణ చేయవలెనని బోధించెను.

ఇట్లు ఈలోకమున తమపని పూర్తిచేసికొని ౧౯౦౨ జూలై ౪వ తేదినాడు తమనిర్యాణమని, యోగవేత్తలగుటచే, నిర్ణయించుకొని, అప్పటి పంచాంగమును తెప్పించి దానియందు ఆతేదీ గుర్తుంచి ఎవరికిని తెలియపఱచలేదు. ఆతేది రాగానే ఉదయము షికారుపోయివచ్చి, శిష్యులకు పాఠములుకూడ చెప్పినతర్వాత గదిలో ప్రవేశించి ధ్యాననిష్ఠులైరి. శిష్యుడు విసరుచునే యుండెను. స్వామిపరుండెను నిద్రించెననితలచి వృద్ధులనుపిలిచెను. వైద్యులను పిలిపించవలసివచ్చెను. వారువచ్చిచూచి తెల్లమొగములవేసిరి. ఇట్లు ౪౦సం॥ అప్రతిత బ్రహ్మచారిగ వివేకానందుడు, భారతదేశమునేగాక పాశ్చాత్యదేశములనుగూడ దుఃఖములో ముంచి భీష్మునివలె స్వేచ్ఛామెయి ప్రాణములను వదలెను.

—————

ది మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ, లిమిటెడు

(ఆదర్శప్రాయమైన సంస్థానములోని ఆదర్శమైన జీవిత భీమా కంపెని)

హెడ్ ఆఫీసు బెంగుళూరు నగరము

సర్ మిర్జా యం. ఇస్మాయిల్, కే. టి (మైసూరు మంత్రి), సర్ కె. పి. పుట్టన్న శెట్టి, కే॥ శే॥ సర్ హాజీ యిస్మాయిలు సేటు, రావు బహద్దరు యం. శ్యామరావు, రాజ్యాశ్రిత విశారదరావు సాహెబు వి. హయవదనరావు, రాజమంత్ర ప్రవీణ యస్. రామస్వామి అయ్యంగారు, బలాచార్యులు ఉత్తరాది మఠాధిపతులు వంటి గొప్ప హిందూ ప్రముఖులచే ఆశీర్వదించబడి, ప్రోత్సహించబడినది

మిస్టర్ హూమాయూన్ మిర్జా
మొదటి పట్టాదారుడు
బలీయమైన డైరెక్టరుల బోర్డు

వీరిలా గారికి భాగ్యవంతులకు సమానముగా సరిపోవు ఆకర్షణీయమైన జీవిత భీమా పద్ధతులు ఈ కంపెనియందు గలవు ఇప్పుడు ఈ కంపెని వ్యాపారము హైదరాబాదు సంస్థానమునకూడ నిర్వహించ దలచితిమి లాభకరమైన మా చీఫు ఏజంటు పదవికి జీవితభీమా విషయములో తెలివి తేటలుండి చురుకుగా పనిచేయువారు కావలెను

నిజముగా పరుణాసుకై పేచియున్న వారు యిప్పుడు మాతో ఉత్తరప్రత్యుత్తరము జరుపుట లాభమును పుష్కలముగా పొందవచ్చును దరఖాస్తు ఆలోచించుట కుపయోగించు వివరములన్నియు వ్రాయవలయును

వివరములకు వ్రాయుము — ది జనరల్ మేనేజరు,
మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడు, శ్రీ నాగేశ్వర బిల్డింగ్సు,
శ్రీ నరసింహరాజ రోడ్డు, బెంగుళూరు సిటీ

SOZINA
సోజీన

అంటువ్యాధి, పరమ రోగములకై రామబాణము

మొదటి మోతాదుతోనే మూత్రద్వారము నందలి మంటపోయి బాధ పూర్తిగ నయమగును మూడుదినములలోపల వాడిన చీమువచ్చు మరకలుపోయి పూర్తిగ నయమగును ఒక నెలలోపల ఉండిన రోగమైన ఒక సీసా చాలును చిరకాలపు రోగమైన రెండుసీసాలవరకు ఉపయోగించవలెను ఒక సీసాలో మూడు దినములవరకు తొమ్మిది మోతాదులుండును.

వెల సీసా ౧కి రూ 2—8—0 పాకింగు టప్పాలఖర్చి వేరు

హకీం జోహర్ వెల్లోరి

గరీబీఖానా, గోషామహల్, హైదరాబాదు దక్కన్

ది వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లి.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

కొలదిసంవత్సరములలోనే కంపెని అద్భుతమగు అభివృద్ధిగాంచినది.
మిక్కిలి సౌకర్యమైన, లాభకరమైన, నవీనపద్ధతులుగలవు
మా పాలిసీకొరకు త్వరపడుడు!

నైజాం రాష్ట్రమంతటను జీతముపైనిగాని, కమీషనుపైగాని పనిచేయుటకు పలుకుబడిగల ఏజంట్లు కావలెను

దరఖాస్తులు యీక్రింది విరునామాకు పంపుడు —

జి. పి. రావు,
రెప్రజెంటేటీవు మేనేజరు
బ్రాంచి ఆఫీసు మార్కెటుస్ట్రీటు, సికింద్రాబాదు

The Venus Assurance Co ,Ltd
DELHI

అనేక సంవత్సరములుగా

కిర్లోస్కర్ కిఫాయత్ రహాట్ ను
పనిచేయించి లక్షలకొలది పరీక్ష చేసిచూచినారు
మీ భూములకు ఈయంత్రముతో నీరుపారించుకొనుటవల్ల మీకు లాభము
వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయుడు —
కిర్లోస్కర్ బ్రదర్సు, లిమిటెడ్ కిర్లోస్కర్వాడి
స్టాకిస్టులు — వాట్స్ అండ్ కో, ఉంగేమురీధి, సికింద్రాబాదు (దక్కన్)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హైదరాబాదు,　　సికింద్రాబాదు

శ్రీమన్ మహారాజా రజతోత్సవ సందర్భమునందు వసూలునకై మాపరముగావచ్చు బిల్లులకు కమీషను తగ్గింపు చేయుచున్నాము క్రొత్త సంవత్సరమునుంచి వాటివసూలు రేట్లను చాలా తగ్గించినామని తెలుపుటకు ఆనందము కలుగుచున్నది

బిల్లుకు నాలుగు అణాల వంతున యిప్పుడుండు చార్జిని పూర్తిగ తీసివేసితిమి. వసూలు చార్జీలు నూటికి 4 అణాలనుంచి నూటికి 2 అణాలకు తగ్గించబడినవి, కాని 1 బిల్లుకు కనీసపు ఛార్జీ 4 అణాలు

ఇందుచే మాపూర్వపు ఖాతాదారులు ఇంతకుముందుకంటె ఎక్కువబిల్లులు తెచ్చుటకు ఉత్సాహపడుదురని నమ్ముచున్నాము హిందూదేశమంతటను 50 శాఖలును, పేఆఫీసులునుగల్గి హిందూదేశములో ప్రధానముగా నిలచియుంటున్నది మా బ్యాంకు వలన క్రొత్తఖాతాదార్లకు కావలసిన పనులు చౌకగాను నిరుప్రదవముగాను జరగగలవని నచ్చజెప్పుచున్నాము

ఇ. థామస్
(హైదరాబాదు దక్కన్) శాఖ ఏజంటు

ఆర్. ఆర్. గోపాల్

జనరల్ క్లాత్ మర్చంటు

మీకు తెలియునా?
సిల్వర్ జూబిలీ సేల్

సంతోషకరమైన నిజాం ప్రభువుగారి సిల్వర్ జూబిలీలో మా ఖరీదుదారులకు మొదట బహుమానము పెండిరంగుగల మోటారుకారు, మరియు 50 వస్తువులు బహుమానముగా పంచిపెట్టబడును మావద్ద 5-0-0 ల బట్టలుకొనువారికి ఒక ప్రైజు టిక్కెటు యియ్యబడును జిల్లాలవారు వి. పి. ద్వారా తెప్పించుకొని టిక్కెటులాభము పొందవచ్చును దరలలో హెచ్చుయున్న యెడల సొమ్ము వాపసు చేయబడును

బ్రాంచి　　సదరు దుకాణము
ఆబిడ్ రోడ్　　పత్తర్ గట్టి
టెలిఫోన్ నం 751　　టెలిఫోన్ నం॥ 576

ప్రతిచోటను దొరకును　　ప్రతిచోటను దొరకును

సుగంధముగల మంచిగందపుచెక్కలు

బొగ్గుమొదలైనవి ఏవియు కలిసియుండ లేక,
శుద్ధచందనము మాత్రమే
ఒకసారి వచ్చి పరీక్షించుడు

మావద్ద శుద్ధమైన భారతదేశీయమైన పౌడరు, అటో, డీరోజు, పండ్లపొడి, సన్యము, ఇంగువ అమ్మబడును
మావద్ద మంచిమాలు దొరకును

గమనిక

దేవల్ అండుసన్సు, (599) సదాశివపేట
ముఖసిల్ హౌజ్, పూనా
ఏజంటు. పరక్ అండ్ సన్సు, శెట్టి
సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్)

H P H

కేరళసబ్బులు

ఇంతకుముందు ప్రతిష్ఠనొక్కయు, మదరాసు గవర్నరు గారిచేయు పోషకత్వమున బజారులోని హిందూదేశపు సబ్బులకన్న కేరళసబ్బులు శ్రేష్ఠమైనవి చౌకసబ్బుల ధర తగ్గినవి

ఏజంట్లు —యం. బి. సుబ్బారావు అండుసన్స్
హనుమాన్ టేక్డి
హైదరాబాదు [దక్కన్]

ఆంధ్రులకు

౮౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము గోలకొండ పత్రికా పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రుల లో మీ వర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Thursday 19—3—1936 | No. 86

భారత జాతీయోద్యమ ప్రవాహములో వివేకానంద సందేశతత్వము

మన భారతదేశమందు ఇక్కడి ప్రజలకు సరియైన (అనగా ఒకరెక్కువ, ఒకరుతక్కువ అను నిటువంటిభేదము లేవియులేక అయా ప్రాంతప్రజలచే ఎన్నుకొనబడిన) ప్రతినిధుల మహాసభయొక్క సర్వాధికారమునకు లొంగి నవారలచే పరిపాలన జరుపుపద్ధతిని ఏర్పరచుటకై ౫౦ ఏండ్లనుండియు ప్రయత్నము జరుగుచున్నది. నేడీమహోద్యమముయొక్క మూలాశయము మనదేశములో కోటానకోట్లుగనున్న దరిద్రులయొక్క స్థితిని బాగుచేయుట తప్ప వేఱేదియుకాదని గొప్పనాయకులందరును స్పష్టముగా ఘోషించుచున్నారు. ఈమూలోద్దేశ్యమే లేనిచో, ఇంత మహోద్యమమును పెట్టుకొని విద్యాధికులందరు ఇంతకాలము పోరాడుట పిచ్చిపట్టియని అనుకొనజాలము.

ఈమూలోద్దేశ్యము అధునికకాలమున, అనగా భారతదేశ స్వాతంత్ర్యోద్యమ వికాసమునకు పూర్వరంగమువలె, ఉదయించినది మొదట వివేకానందస్వామి హృదయమందేయని నిస్సందేహముగ అంగీకరించవచ్చును. కావున భారతీయ స్వాతంత్ర్యోద్యమ మహాప్రవాహమునకు మొట్టమొదటి ప్రధానమైన పాయగా రామకృష్ణ,వివేకానందులకాలము కాంగ్రెసు చరిత్రకర్తలగు డాక్టరు పట్టాభిగారిచే వర్ణించబడినది. కనుక వివేకానందుని జీవితచరిత్రను తెలిసికొనుట ఎంతముఖ్యమో సుస్పష్టము.

రామకృష్ణ పరమహంసగారే, చాలకాలమునకుపూర్వమే, "ఒకనాడు కృపణులు దరిద్రులు అనుభవించుకష్టములు నరేంద్రుని [వివేకానందస్వామిగారి పూర్వాశ్రమనామము] కంటబడగలవు. అప్పుడు అతనిగర్వము, గాంభీర్యము కరిగి దయారసముకాగలవు." అని వచించియుండిరి. గురువుగారిమాట తప్పలేదు. నరేంద్రుడు రామకృష్ణపరమహంసగారుఅనుగ్రహించిన దివ్యశక్తిని స్వీకరించి, వారుతన అధీనముగావించిన శిష్యులతోకూడ పరివ్రాజకదీక్షనుపొంది, కొన్నిరోజులు రాజులచే సత్కారమునందుచును కొన్నిరోజులు దరిద్రులమధ్యను కృపణులమధ్యను చింతాక్రాంతుడగుచును భారతదేశమంతయు సంచారముచేసి దక్షిణమున కన్యాకుమార్యగ్రము చేరుకొనునప్పటికి, అతనివిచారము శిఖరాగ్రము నధిరోహించెను. వివేకానందుడు గొప్పతత్వవేత్త, వేదాంతజ్ఞాని. అతడును, అతనిశిష్యులును గురువర్యుడగు శ్రీరామకృష్ణునికృపచే భగవద్దర్శనభాగ్యము గాంచినవారు. కాని, దేశమందెటుజూచినను "నిర్భాగ్యదారిద్ర్య"లే.తినుటకు చాలినంత తిండిదొరకక క్షుభించి అగలికులపరై అల్లాడుచున్నవారలకు వేదాంతజ్ఞానబోధచేయుటయూ తానుచేయదగినపని. భగవత్తత్వవిచారము దొక్కలోపలికిపోయిన కృపణులకుగాదని గురువర్యుడు చెప్పియున్నాడు. కనుక ఇప్పుడు ముఖ్యకర్తవ్యము చాలినంత తిండిలేనివారికి తిండిలభింపజేయుటయే. దీనికిద్రవ్యమును, పనిచేయువారలును ముఖ్యావసరములు. కనుక వివేకానందుడిట్లు నిర్ణయించుకొనెను. "మాగురువుగారికరుణవలన, భారతదేశమందు ప్రతినగరములోను పౌరజనుల కష్టములకై ఆవేదనపడు పురుషులజన్మింపజేసి, తక్కట్టనివారణోద్యమము నకై ప్రాణములనుకూడ అర్పించగల కాలము త్వరలో రాగలదు........ నేనిప్పుడు తోటానకోట్లు దీనులదలంచియే పాశ్చాత్యదేశములకుపోయి, నాజ్ఞానశక్తిచే ధనమార్జించితిరిగి నాదేశమునకువచ్చి ఆదీనుల నుద్ధరించుటకై శ్రద్ధవహించగలను. ఆప్రయత్నము నాజీవిత కాలములో ఫలించకున్నను. నాజీవితాంతమువరకు అందుకుండగలను." ఇదియే నిజముగా వివేకానందుని ౧౮౯౩లో అమెరికా సంయుక్తరాష్ట్రములో చికాగోనగరమున జరిగినమహా వేదాంతసభకు భారతదేశ ప్రతినిధిగాబోవ ప్రేరేపించినది.

చికాగో మహావేదాంతసభలో వివేకానందుడు సన్యాసివేషముతోనిలచి "అమెరికా దేశీయసోదరీ సోదరులారా" అనిసంబోధించునప్పటికేసభయందుండిన వారందరియొక్కయు—గొప్పవారు తక్కువవారు అనుభేదములేక—అపరిమితమైన సభయంతయు నిశ్చలమయ్యెను. అందరికిని పాశ్చాత్యవిజ్ఞానము గల్గిన ఈప్రాచ్యవిగ్రహము అధికరమణీయమయ్యెను. ,కో ట్లలతికిగిన" నానాదేశపండితులకును అద్భుతమయ్యెను. పత్రికలన్నియు ఒక్కుమ్మడి వివేకానందుని అభినందనలో మైమఱచినవి. అదిమొదలుకొని అమెరికాదేశములో నానానగరములనుండియేగాక ఇంగ్లాండునుండియు, జర్మని మున్నగు యూరపుఖండ దేశములనుండియుమన "జయఘోషతస్వామి" గారి వాగమృతధునినుండి పానముచేయు తృష్ణగలిగిన అనేకుల అహ్వానములు వచ్చినవి వివేకానందుడు అమెరికా నుండి భారత దేశమునకు తిరిగివచ్చి తనజీవితకందేశ స్వరూపమగు "రామకృష్ణ మిషను" ను స్థాపించిరి. అది ౧౮౯౭లో రిజిస్టరు చేయబడెను. ఇపుడు ఈ మిషనువారు మన భారతదేశములో ౯౦ చోట్ల పనిచేయుచున్నారు. ఈమిషనులో సభ్యులందరును సన్యాసులే. ఈమిషనరీలు క్రైస్తవ మిషనరీలవలె ఇతరమతస్థులను తమ మతములో కలుపుకొనుటకై కాక, కష్టపడుచున్నవారేమతమువారైనను సరే వారల కష్టనివారణకై యత్నించుటయు, అట్టి మానవసేవాసక్తిగల సన్యాసులను తయారుచేయుటయు, దీనజనుల భౌతికకష్టముల తొలగించి వారలకు మనవేదాంతము నిజముగా ఒసగు ధైర్యసందేశము నొసగుటయు ఉద్దేశ్యములుగ నుంచుకొని పని చేయుదురు. దరిద్రులకు అవసరమైన ఉచిత చికిత్సను అనుకూలమైనవిధమున నొసగుటకు సేవాశ్రమములు రామకృష్ణ మిషనుచే స్థాపించ బడినవి.

దేశములో దారిద్ర్యమునంతటిని పారదోలుట ఒకరిద్దరికి సాధ్యమగుపనికాదు. కనుక వివేకానందుని శ్రమ అప్పుడే ఫలించలేదయని అడుగజాలము. కాని వివేకానందుడు దేశముయొక్క దృష్టిని దీనజనోద్ధరణ కార్యముపైకి మరలించుటకు చేయవలసినంతపనిని చేసిపోయినాడు. ధనమును పాశ్చాత్యదేశములనుండికూడమనదేశపు అగతికులసంరక్షణార్థై రప్పింపజేయగలదయారసబీజములనుఆదేశములందు వెదజల్లినాడు. ఇందుకువారుపయోగించిన సాధనము బూటకపు సన్యాసులకును, కలుషితాత్మన్యులకును చేజిక్కి చిలుముపట్టినట్టియున్న ప్రాచీన హిందూమతమును శుద్ధిచేసి దాని పూర్వోజ్జ్వలదీప్తినిప్రదర్శింపజేసి, దానిమీద హృదయముల నాకర్షించుటయే. ఇందు, వివేకానందుడుదిగ్విజయము పొందెనను టకు సందియములేదు. లేనిచో ౧౮౯౩లో చికాగో నగరము చేరునప్పటికి చేత ఒకపైసయైనను లేని ఆసన్యాసి, ఏవిధముగ తిరిగి తనదేశము చేరుకొనగల్గును? వివేకానందుని విజయమును పత్రికలలోచదివిన భారతీయులు. ఆస్వామి అమెరికానుండి బయలుదేరకముందే దేశమంతటను సభలుచేసి వారినభినందించి, ఆ అభినందనముల లేఖలను కట్టలుగా స్వామికి టప్పాలో పంపుకొనిరి: వారుతిరిగి దేశము చేరినతర్వాత కలకత్తాపౌరుల అఖండ స్వాగతమందుకొనుసమయమున అభినందనసభలో ఆకాలపు రాజకీయ రంగమధ్యరంగసూత్రుండు దగు సురేంద్రనాథ బెనర్జీ వివేకానందుని నుతించినసంగతి భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైనట్టిది. ఆ సత్కార సందర్భమునందే వివేకానందుని గుఱ్ఱపుబండిలో నూరేగించుచుండగా, అతడు పూర్వాశ్రమములో పదునారవయేట స్కాటిషు మిషనరీలచే స్థాపితమైన కళాశాలలోచేరి చదివినపుడు సహాధ్యాయులుగనుండినవిద్యార్థులు అగుఱ్ఱములను విప్పి స్వహస్తములతో ఆబండిలాగి ఆనందించుట ఎవరికానంద మీయకుండగలదు?

వాల్మీకియే నేడున్నచో వివేకానంద స్వామివారి జీవితమునుగూర్చి మఱియొక "రామాయణము"ను వ్రాయక ఊరకుండజాలడని ఊహింతును. ఖండఖండాంతర విద్యాధికులు వారి ఉపన్యాసములను, వచనములను తమతమభాషలలోని కనువదించుకొని చదివి ఆనందించుచున్నారు. వారుమనఉపనిషత్తులందలి తత్వప్రతిపాదనకు చేసిన వ్యాఖ్యానములు కృపణుడగు మానవునికి ఒక నూతనకళగల ఆత్మవిశ్వాసబలమును అనుగ్రహించినవి; గర్వితులకు దీనజనరక్షణ కార్యమును సందేశించి గర్వమణచినవి. నేడు గ్రామజనోద్ధరణము అని అధికముగా ప్రతిధ్వనులు వినపడుచున్నవి. వివేకానందుడు బేలూరుమఠములో శిష్యులతో సంభాషణములందు దీని అవసరమును నొక్కిచెప్పుటయేగాక, అపని ప్రారంభించి జరుపవలసిన విధము మిక్కిలి హృదయంగమముగునట్లునిర్వచించినాడు. గ్రామజనుల కష్టములకు చాలవరకు లోకజ్ఞానము లేమియే ముఖ్యకారణమని వివేకానందుడు గుర్తించి కళాశాలలలో చదువు విద్యార్థులను సెలవుదినములలో గ్రామములకు పోయి అక్కడిజనులకు భూగోళము, ఆరోగ్యమార్గములు, వ్యవసాయవృత్తులందు నవీనములు ను ఎక్కువ లాభకరములనునట్టి పరిశ్కారములు, శిల్పశాస్త్రమందు ముఖ్యముగ తెలిపికొనవలెను.

౧౦౦౦౦, సేవ చూడుడు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.